నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
ఆదివారం ఆగస్టు 18, 2024 www.navatelangana.com

నేడు పరకాలలో మంత్రి 'పొంగులేటి' పర్యటన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, పౌర సంబంధాల శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నారు.ఆదివారం ఉదయం 10.40గంటలకు హెలి కాప్టర్‌లో పరకాలకు చేరుకుంటారు. 10.50 గంటలకు పరకాలలో డిగ్రీ కాలేజీ, అమృత్ 2.0 పథకానికి మంత్రి శంకుస్థాపన చేస్తారు. అనంతరం పరకాల మున్సిపాల్టీ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.30గంటలకు గీసుగొండకు చేరుకొని అనంతరం 2.15 గంటలకు వరంగల్ నగరంలో ఉర్సుగుట్టలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరై 2.45 గంటలకు ఖిలా వరంగల్‌కు చేరుకుంటారు. 2.50 గంటలకు ఖిలా వరంగల్ నుండి హెలికాప్టర్‌లో తిరిగి హైద్రాబాద్‌కు బయలుదేరుతారు.

మామునూరు ఏసీపీ కార్యాలయంలో సీపీ తనిఖీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మామునూరు ఏసీపీ కార్యాలయాన్ని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం పోలీసు కమిషనర్ మామునూరు ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. పోలీసు కమి షనర్‌కు ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి మొక్కలను అందచేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సబ్ డివిజనల్ కార్యాల యానికి సంబంధించిన రికార్డులను పోలీసు కమిషనర్ పరిశీలించ డంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా వున్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల



దర్యాప్తు స్థితిగతులపై పోలీసు కమిషనర్, ఏసీపీని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో భాగంగా డివిజనల్ పోలీసు అధికారులతో కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా మాట్లాడుతూ పోలీసు ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని, ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేయాలన్నారు. డయల్ 100నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధితులకు సహాయం అందించాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ఏసీపీకార్యాలయం ఆవరణలో పోలీసు కమిషనర్ మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో మామునూరు, గీసుగొండ, ఏనుమాముల ఇన్స్‌పెక్టర్లు రవికుమార్, బాబులాల్, రాఘవేందర్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజగోపాల్, సంగెం, పర్వతగిరి, ఐనవోలు ఎస్సైలు నరేష్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో నో బ్యాగ్ డే

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో నో బ్యాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల అవగాహన నిమిత్తం పాఠశాలలోని ప్రతి తరగతి నుంచి విద్యార్థులు వారితో పాటు ఇద్దరు ఉపా ధ్యాయులను గ్రామాన్ని క్షేత్ర స్థా యిలో పరిశీలనకై పంపినట్లు పేర్కొన్నారు. పరిశీలనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ నిర్వహణ, అగ్రికల్చర్



ఫీల్డ్ సందర్శణ, కిరాణం నిర్వహణ, కన్స్ట్రక్షన్ డెవలప్మెంట్ వంటి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. తద్వారా విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఇచ్చిన అంశంపై ఒక్క నిమిషం పాటు మాట్లాడే అవకాశాన్ని అందించినట్లు తెలిపారు.ఒక సంవత్సరంలో పదిసార్లు నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేడు 4కె రన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మత్తుపదార్థాల వినియోగాన్ని నిరసిస్తూ వరంగల్ పోలీసు కమిషరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7గంటలకు 4కె రన్ నిర్వ హించనున్నారు. ఆదివారం ఉదయం 7గంటలకు పోలీసు పరేడ్ గ్రౌండ్ నుండి అదాలత్ జంక్షన్ వరకు అక్కడి నుండి తిరిగి పోలీసు పరేడ్ గ్రౌండ్ వరకు 4కె (4 కిలోమీటర్లు)రన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హన్మకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎన్పీడిసిఎల్ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, సినీ, బుల్లితెర నటుడు శ్రీ అభినయ క్రిష్ణ తదితరులు పాల్గొననున్నారు. ఈ 4కె రన్‌ను విజయవంతం చేయాలని పోలీసు కమిషనర్ కోరారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావును శనివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గత ఎన్ని కలలో కార్పొరేటర్లుగా యువకులకు అవకాశం కల్పించిన ధర్మారెడ్డిని అభినందించారు. పార్టీ కష్టకాలంలో



ఉన్న సమయంలో పార్టీకి వెన్నంటే ఉన్న మీలాంటి యువకులకు రాబోయే రోజులలో పార్టీలో మరింత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు గ్రేటర్ వరంగల్ 15,16,17వ డివిజన్ల కార్పొరేటర్లు ఆకులపల్లి మనోహర్, సుంకరి మనిషా శివకుమార్, గద్దె బాబు, పార్టీ నాయకులు ఉన్నారు.

షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శారద కుమారులు అజయ్, విజయ్‌ల ఉమ్మడి ఇల్లు శుక్రవారం మధ్యాహ్నం కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న నిత్యావసరాలు గ్యాస్, బట్టలతో పాటు ఇల్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. శనివారం మెపా తెలంగాణ (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర జిల్లా, డివిజన్ మెపా



నాయకులతో కలిసి మాధన్నపేటలోని కాలిన ఇల్లు పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు యావత్ ముదిరాజ్ జాతి వారి కుటుంబానికి అండగా ఉండాలని, మెపా బాధిత కుటుంబానికి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ పెద్దలు దండు తిరుపతి, పొలబోయిన నూతన్, దండు రవి, దండు రమేష్, సతీష్, మారపాక నర్సయ్య, బీమగాని రాజమౌళి, సోమ రవి, వక్కల రాజు, ఆకుల యాదగిరి, మారపాక నరేష్, గొర్రె వెంకటమ్మ పాల్గొన్నారు.

వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన హత్యకు నిరసనగా శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరిటెంట్ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వైద్య సేవలను ఆసుపత్రిలో 24గంటల పాటు నిలిపివేశారు.ఈ సందర్భంగా సూపరింటిండెంట్ మాట్లాడారు.నిరసన కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్, హెడ్ నర్స్ నాగదేవి, ఆసుపత్రి ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

ములుగు డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి యువత డ్రగ్స్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలని, ముందు తరాలకు నవ సమాజాన్ని అందించాలని ములుగు డీఎస్ పీ రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఐ రవీందర్ ఆధ్వర్యంలో యువతకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం వారికి వాలీబాల్ క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు డీఎస్పీ రవీందర్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్



రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యువతకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం యువతకు వాలీబాల్ క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కొత్తపల్లి ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ మరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సమర్ సింగ్

నవతెలంగాణ-వరంగల్

డెంగ్యూ వ్యాధి ద్వారా ఎలాంటి మరణాలు సంభవించవద్దని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ సమర్‌సింగ్ వైజాగ్ అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలో అడిషనల్ డైరెక్టర్ పర్యటన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ (మలేరియా, ఫైలేరి యా) డాక్టర్ అమర్ సింగ్ శనివారం వరంగల్ జిల్లాలోని ఎంజీఎం హాస్పిటల్, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉదయం ఎంజీఎం సూపరింటిండెంట్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ మాట్లాడుతూ సంబంధిత ఎంజీఎం హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ జిల్లా లోని



డెంగ్యూ వ్యాధి ద్వారా ఎలాంటి మరణాలు సంభవించ కుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎంజీఎంలోని డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు అంది స్తున్న చికిత్సను వార్డులలో తిరిగి పర్యవేక్షిం చారు.ఎంజీఎంలోని బ్లడ్ బ్యాంకులో రక్తనిధి నిలువలు ప్లేట్లెట్లను వ్యాధిగ్రస్తులకు సరిపోయేలా అందించేందుకు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వారి పరిధిలో గల డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి వైద్యపరమైన సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి వరంగల్ జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధి తీవ్రత గురించి తెలుసుకొని తగు సూచన లు చేశారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవిని కలిసి జిల్లాలోని సీజనల్ వ్యాధుల పట్ల నివేదిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, డిప్యూటీ డీఎం,హెచ్వో డాక్టర్ గోపాల్ రావు, జెడ్ఎమ్ఓ డాక్టర్ సునీల్, ఏడి నాగయ్య, పిఓ డాక్టర్ మోహన్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజ, సబ్ యూనిట్ ఆఫీసర్లు మాడిశెట్టి శ్రీనివాస్, అజయ్, విజయేంద్ర కుమార్, యాదయ్య, నందా, సూపర్వైజర్లు సదానందం, రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు కుమార స్వామి, చక్రపా ణి, శ్యాంసుందర్, మత్యాస్ పాల్గొన్నారు.

వైద్యురాలిపై అత్యాచార ఘటనను నిరసనగా వైద్యుల సమ్మె

నవతెలంగాణ-వరంగల్

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటనను నిరసిస్తూ వైద్యుల సమ్మె వరంగల్ ఎంజీఎం నుంచి ములుగు రోడ్డు వరకు భారీ ఎత్తున నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఎంజీఎం కూడలి వద్ద గంటపాటు ఎక్కడి వాహనాలు అక్కడనే నిలిచిపోయాయి భారీ ర్యాలీ కొంత దూరం వెళ్లిన తర్వాత బస్సులను భద్రకాళి గుడి నుంచి ములుగు రోడ్డు వైపు పోలీసులు దారి మళ్లించారు. భారీ ర్యాలీలో ఇలాంటి సంఘటనలు మరలా పున రావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నిలిచిపోయిన వైద్య సేవలు నిలిచి పోయాయి. 24గంటల పాటు ఓపీ సేవలు నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు కొనసాగనున్న సమ్మె ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ



సర్వీసులు మినహా మిగిలిన వైద్య సేవలు బంద్ చేయనున్నారని వైద్యులు వెల్లడించారు.

నర్సంపేట : కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పీజీ విద్యార్థిపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన అత్యంత అమానుషం అని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వీఎం.జయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి అన్నారు వైద్యురాలుపై అత్యాచార సంఘటనను నిరసిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రయివేటు ఆసుపత్రి బంద్ చేశారు. వరంగల్ రోడ్డు కూడలిలో చేపట్టిన నిర సనకు విద్యార్థి సంఘాలు, మెడికల్ షాపు అసోసియేషన్, ఐసీడీఎస్ సంఘీభావం తెలిపాయి. కార్యక్రమంలో డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఏ.మోహన్‌రావు, డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ పీ.భారతీ, డాక్టర్ , సుజాతా రాణి తదితర వైద్యులు, నర్సంపేట సూపర్ వైజర్ రమాదేవి, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతీ, సూపర్‌వైజర్ రమాదేవి, నర్సంపేట ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ,బత్తిని శిరీష, సెక్టార్ లీడర్ ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు ఊడ్గుల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డమీద బాలకష్ణ, విద్యార్థి, సంఘాల నాయకులు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెండు లక్షల రుణమాఫీలో తమకు న్యాయం జరగలేదని శనివారం పలువురు రైతులు రైతు వేదిక వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం రుణం రెండు లక్షలకుపైగా ఉండడంతో పై మొత్తాన్ని చెల్లించాలని అధికారులు చెప్పడంతో తాము వడ్డీలకు తెచ్చి చెల్లించడం జరిగిందని, తీరా రుణమాఫీ జాబితాలో చూస్తే తమ పేరు లేకపోవడం బాధాకరమన్నారు. అంతకుముందు రోజు రెండు లక్షల రుణమాఫీ ప్రారంభమైనందున మరికొంత సమయం పడుతుందని ప్రభుత్వం నుండి స్పష్టత రావాల్సి ఉందని వ్యవసాయ అధికారులు తెలిపినప్పటికీ రైతులు ప్రభుత్వం దష్టికి తమ సమస్య వెళ్లాలని పట్టుబట్టి అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ రుణమాఫీ కొద్ది మందికి మాత్రమే వర్తించిందని, పూర్తిస్థాయిలో వర్తించలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డు, పాసుబుక్ లేని వారికి



రుణమాఫీ అమలుకు నోచుకోవడం లేదని, ఇలాంటి బాధిత రైతుల గుర్తించి న్యాయం చేయాలన్నారు. వ్యవసాయ రుణమాఫీ పై బ్యాంకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని, కొన్ని చోట్ల అధికారులు రైతులను అసహ్యించుకుంటూ అసహనం వ్యక్తం చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పు తెచ్చి కట్టాను, రుణమాఫీ కాలేదు



ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేస్తుందనే ఆశతో నేను రూ. 2,25,000 అప్పు ఉండగా 25000 అప్పుగా తెచ్చి పది రోజుల క్రితం బ్యాంకులో చెల్లించాను. రుణమాఫీ జాబితాలో నా పేరు రాకపోవడంతో బాధగా ఉంది. రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందో లేదో అన్న భయం వెంటాడుతుంది. ఓ వ్యక్తి దగ్గర నేను బదులుగా అప్పు తెచ్చాను. తీరా చూస్తే నాకు రుణమాఫీ కాలేదు. నేను తెచ్చిన కాడ ఏం సమాధానం చెప్పాలో తెలియడంలేదు. నాకు రుణమాఫీ వర్తించకుంటే అప్పు తీర్చలేక చావాలో, బతకాలో తెలియడం లేదు. వెంటనే ప్రభుత్వం స్పందించి తనలాంటి వారందరికీ రుణ మాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

కందుల అప్పమ్మ (మహిళా రైతు, గోవిందరావుపేట)

ఉపకార వేతనాలను మంజూరు చేయాలి

నవతెలంగాణ-మంగపేట

పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు ఫీజు రియంబర్స్మెంట్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజనీశేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాల నూతన కమిటీని రవి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్షునిగా రంజిత్ కార్యదర్శిగా కిరణ్, ఉపా ధ్యక్షులుగా నిఖిల్, సిద్ధార్థ, సహాయ కార్యదర్శిగా గణేష్, సాయి, సభ్యులుగా బి గణేష్, వంశీసాయి, సాహిల్, గర్ల్స్ కన్వీనర్‌గా కావ్య, కోకన్వీనర్‌గా ఆఫ్రిన్,



కమిటీ సభ్యులుగా ప్రీతితో 15మందిని ఎన్ను కున్నారు. అనంతరం రవి మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి ఉపకార వేతనాలను ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే బకాయి ఉన్న నిధులను విడుదల చేసి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని రాజుపేట, రమణక్కపేట, నరసింహ సాగర్, చుంచుపల్లి, మల్లూరు తదితర గ్రామాల నుంచి విద్యార్థులు కళాశాలకు రావడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాలకు రాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకునే విధంగా రాజుపేట నుండి మంగపేటకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులు కషి చేయాలని కోరారు.

కమ్యూనిస్టులే దేశానికి ప్రత్యామ్నాయం

ప్రభుత్వం ములుగు జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-ములుగు

కమ్యూనిస్టులే దేశానికి సరైన ప్రత్యామ్నాయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శనివారం ములుగు జిల్లా కమిటీ సమావేశం జంపాల రవీందర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధి కారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోలేదని



అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ హయాంలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని మెజారిటీ ప్రజలు వ్యతిరేకించారని, అయినా మోడీ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తుల తోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని అన్నారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత, వెనుకబడిన ములుగు జిల్లా నిర్లక్ష్యానికి గురైంది, మరిన్ని నిధులు కేటాయించాలని జిల్లా అభివద్ధి చేయులని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి భారీగా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆగష్టు 22,23,24 తేదీలలో హను మకొండలోని హరిత కాకతీయ హెూటల్‌లో సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డీ. రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, మాజీ ఎంపీ అజీజ్ పాషా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా సమితి సభ్యులు ఆచంట ప్రసాద్, ఎండీ అమ్జద్‌పాష, ముత్యాల రాజు, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, వడి సారయ్య, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, కునుకు ముత్తయ్య కట్ల రాజు, ఎస్ రవి, కుమ్మరి సాగర్, కొక్కుల రాజేందర్, గార రాంబాబుపాల్గొన్నారు.

గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేజీకెఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి

గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కాటాపూర్ క్రాస్ స్థూపం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను గీతా కార్మి కులతో కలిసి ఘనంగా నిర్వ హించారు. గీత కార్మికుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గీత కార్మికులు రక్షణ



కవచం లా ఉండే సేఫ్టీ మోకు లు అందరికీ అందించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. గీత కార్మికులకు ఇచ్చే వద్ధాప్య పింఛను కూడా 2 వేల నుండి, 5 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలన్నారు. బైకులు అందించాలన్నారు. తాటి, ఈత పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య, మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, గీత కార్మికులు గండు సదయ్య, రంగు లాలయ్య, బెల్లంకొండ నరేష్, రంగు సత్యనారాయణ, గండు బిక్షపతి, పాలకుర్తి బాబు, పులి రాజు, పులి రవి, మధు, తడక హరీష్ గౌడ్, గడ్డం శ్రీధర్, గణేష్, పి రవి, గడ్డం మొగిలి, మల్లయ్య, వడ్లకొండ వెంకన్న, రాజు, లింగాల వెంకన్న, నర్సయ్య శంకర్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల ఆచూకీ అందిస్తే నగదు బహుమతి

నవతెలంగాణ ఏటూరునాగారం (ఐటీడీఏ)

మావోయిస్టుల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారికి నగదు బహుమతి ఇస్తామని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. శనివారం మండలంలోని చింతలమూరి గొత్తి కోయగూడాన్ని ఎస్సై పరిశీలించారు. వారుఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం తగ్గేంత వరకు అందరూ జాగ్రత్తలు సూచనలు పా టించాలని, లేకుంటే అంటు రోగాలు, విష జ్వరాలు వస్తాయని అవగాహన కల్పించారు. అనంతరం మావోయిస్టుల వాల్ పోస్టర్లను గొత్తికోయల ఇండ్లకు



అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టులు అడవి ప్రాంతాల్లో తలదాచుకునే సందర్భంలో మీ ఇండ్లలోకి వస్తారని, అలాంటి వారికి ఆశ్రయం కల్పించొద్దన్నారు. కొత్త వ్యక్తులు మీ గుడంలోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారికి మంచి పారితోషికం ఇస్తామని ఎస్సై తెలిపారు.

అమెరికాలోని పాఠశాలలను సందర్శించిన పరంజ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రతిష్టాత్మకమైన బర్కిలీ ప్రిపరేటరీ, ఇతర పాఠశాలలను శనివారం నగరానికి చెందిన ఓయాసిస్ విద్యాసంస్థల అధినేత, నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి సందర్శించారు. ఈసందర్భంగా బర్కిలీ ప్రిపరేటరీ పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్ డబ్ల్యూ. సివాల్డ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ 80ఎకరాల విస్తీర్ణంలో 1960లో స్థాపించబడిన ఈ పాఠశాలలో కిండర్ గార్డెన్ నుంచి 12వ గ్రేడ్



వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో వెయ్యి మంది కూర్చునే ఆడిటోరియం, వేరువేరు క్రీడా ప్రాంగణాలు, గుర్రపు స్వారి, స్విమ్మింగ్ తదితర సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ స్థానాల్లో స్థిరపడి ఉన్నారన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులు విద్యార్థులపై టెక్నాలజీ ప్రభావం కోవిడ్ అనంతరం విద్యార్థుల్లో ఏర్పడిన మానసికస్థితి అభ్యాసన విధానాలలో వచ్చిన మార్పులను తదితర అంశాలను పాఠశాల ప్రిన్సిపాల్‌తో చర్చించినట్లు తెలిపారు. అమెరికాలో అవలంభిస్తున్న విద్యా విధానాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశంలను కలిసి ఒక నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం జిల్లా ఇంచార్జ్ మైదం రాజు సమాట్లాడుతూ ఈ శిబిరాన్ని ప్రజలందరూ ఉపయో గించు కున్నారని ఆయుర్వేద మందులు ఇలాంటి సైడ్ ఎఫెక్ట్ రావని, అన్ని రకాల వ్యాధులకు మందులు అందజేస్తారని తెలిపారు. ప్రాచీన



కాలం నాటి భారతీయ వైద్యంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించాలని దీర్ఘకాలిక వ్యాధులకు అన్ని రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు. బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో మండల వైద్యాధికారిని డాక్టర్ యాసం వనజ, డాక్టర్లు ఉషా రవి, కె రవి, రాజు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేర నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-వాజేడు

గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లో అ సంఘటిత కార్యక్రమాలు అదు పులో వుంటాయని సీఐ బండారి కుమార్ సూచించారు. మురు



మూరు పంచాయతీలో గ్రామస్తులతో కమ్యూనిటీ కాంటాక్ట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో నేర పరిరక్షణలో, నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాల ఉపయోగం, వాటి నిఘా వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రుద్ర హరీష్,పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



జోస్ ఆలుక్కాస్ షోరూం ప్రారంభం

ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, ప్రముఖ నటి కీర్తి సురేష్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నక్కలగుట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన జోస్ ఆలుక్కాస్ బంగారు ఆభరణాల షోరూంను ప్రముఖ నటి కీర్తి సురేష్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీత్ అలుక్కా, పాల్జే అలుక్కా, జాన్ అలుక్కా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జోస్ అలుక్కా మాట్లాడుతూ తెలంగాణలో మరో కొత్త ఆభరణాల షోరూంను ప్రారంభిస్తున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. హనుమకొండ లోని నూతనంగా ప్రారంభించిన ఈ షోరూం విస్తృతమైన ఆకర్షణీయమైన కలెక్షన్లతో నిండి ఉందన్నారు. శనివారం ప్రారంభమైన ఈ షోరూంలో శనివారం నుండి ఈనెల 21 వరకు రూ.60 వేల విలువైన బంగారు, వజ్రాభరణాల కొనుగోలు కస్టమర్లను ప్రోత్సహించేందుకు బంగారు నాణ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. వజ్రాల మీద 20 శాతం తగ్గింపు, ప్లాటినం ఆభరణాల మీద 7 శాతం తగ్గింపు కస్టమర్లకు అందించడంతోపాటు ప్రతి కొనుగోలుపై ప్రత్యేకమైన బహుమతులు అందిస్తున్నామన్నారు. కస్టమర్లు తమ పాత బంగారాన్ని తెచ్చి కొత్త బంగారు ఆభరణాలతో ఎక్స్ఛేంజ్ చేసుకుని వాటితో పాటు లభించే లాభాలను పొందాలని కోరారు. జోస్ ఆలుక్కాస్ తమ 60వ వార్షికోత్సవ సంతోష వేడుకల్లో భాగంగా ఆరు ఎంజి ఆస్టర్ కార్లు, గృహ ఉపకరణాలతో పాటు బంగారు నాణ్యాలతో సహా రూ.6 కోట్ల విలువైన బహుమతులను ప్రకటించామని తెలిపారు.

సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నయీంనగర్



దూర విద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ కోర్సులను, డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా శనివారం హనుమకొండ భవానీనగర్ లోని ప్రకాష్‌రెడ్డి నివాసంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్‌ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే ధృక్పథంతో మధ్యలో చదువు మానివేసిన వారందరు, వారి యొక్క విద్యార్హతలు పెంపొందించుకొనుటకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు.ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కో-ఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 10 చివరి తేది అని, దూర విద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ కోర్సులను, డ్రాపౌట్ విద్యార్థులందరూ వినియోగి ంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారాలపై అధికారుల విచారణ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ళ, పెంచికల పేట, కందిబండ కేశవాపూర్, గ్రామాల ప్రజలు గ్రామ పరిసరాల్లో ఉన్న కోళ్ల ఫారాలను తొలగించాలని గత సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో భాగంగా మేరకు శనివారం హనుమకొండ జిల్లా పశు వైద్యాధికారి కె.వెంకట నారాయణ, మండల అధికారి ధర్మానాయక్ లు నీరు కుళ్ళ గ్రామ శివారులోని కోళ్ల ఫారాలను తనిఖీ చేశారు. విషయం తెలుసుకున్న ఆయాగ్రామాల రైతులు అక్కడికి చేరుకొని తమ ఇబ్బందులను, తమ పంట నష్టాలను అధికారులకు వివరించారు. కోళ్ల ఫారాల నుండి వెలబడుతున్న దుర్వాసనపై యజమానికి తెలిపినా పట్టించుకోవడంలేదన్నారు. కోళ్లఫారంలో పనిచేస్తున్న వారు పంట పొలాల్లో బహిర్భూమికి వెళ్తున్నారని, అలాగే మద్యపానం చేస్తూ మందు బాటిళ్లను పంట పొలాల్లో పగలగొడుతున్నారని వాటి వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతుందని వివరించారు. కోళ్ల ఫారాల నుండి వెలబడుతున్న కంపు వాసనకు ఈగలు దోమలు వ్యాప్తి చెంది పంట పొలాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కోళ్ళ ఫారాల నుండి వెలువడుతన్న దుర్వాసనకు రైతులు వ్యవసాయ పనులు చేయలేకపోతున్నామని తెలిపారు. ఈవిషయంపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు.

పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాలకు స్థల పరిశీలన చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశానుసారము మండల కేంద్రం లోని రెవెన్యూ కార్యాలయం పక్కన గల స్థలాన్ని పోలీస్‌స్టేషన్, మండల ప్రజా పరిషత్ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన ఆర్డిఓ నారాయణ ఆధ్వర్యంలో శనివారం అధికారులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మీదేవి, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఎస్సై కొంక అశోక్, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కొలిపాక ప్రకాష్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టి పీడి స్తున్న పెద్ద సమస్య కాజీపేట్ గ్రంధాలయానికి మౌలిక వసతులు లేకపోవడం, సరైన సిబ్బంది లేకపోవడం ఇంకా గ్రామస్థాయి గ్రంథాలయంగా కొనసాగుతుందన్నారు దీనికి శాశ్వత పరిష్కారం భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని, జిల్లాస్థాయి గ్రంథాలయంగా ఉన్నతీకరించాలని కాజీపేట చెందిన సామాజిక కార్యకర్త ప్రకాష్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కి శనివారం హనుమకొండలో వినతి పత్రం ఇచ్చారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందించి కాజీపేట గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

టీఎన్జీవోస్ భవన్‌లో.. రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్ లో శనివారం ఘన ంగా జరిగాయి. ఈసందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సోదరీ మణులకు, ఉద్యోగులకు, ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ జిల్లా టీఎన్జీవోస్ యూని యన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రక్షాబంధన్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతున్నామన్నారు. మహిళా ఉద్యోగులు మమ్మల్ని సోదరులుగా భావించి రాఖీ కట్టడం చాలా ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, మొయిస్, లక్ష్మీప్రసాద్ జిల్లా నేతలు రాజ్యలక్ష్మి, శ్రీలత, పావని, జయంతి, శ్రీవాణి, రజిత, రాజమౌళి, సురేష్, మల్లేశం, రమేష్, రాజేశ్వర్, సుధాకర్, కల్పన, మాధవి, విజయలక్ష్మి , సరస్వతి, సుష్మా, మమత, రామ్ ప్రసాద్, రాజేష్ ఖన్నా, అనూప్ మహిళా సోదరిమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి



పీజీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ నిరసన సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ

నవతెలంగాణ-నయీంనగర్

కలకత్తా ఆర్‌జి కేఏ ఆర్ ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మహిళా (పీజీ ఇన్ పొల్మొనరీ డిపార్టుమెంట్)పీజీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్‌రెడ్డి లు అన్నారు. శనివారం అంబెడ్కర్ విగ్రహం వద్ద ఫ్లే కార్డులు, సీపీఐ(ఎం) జెండాలను చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, వైద్యులకు తగిన రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్‌రెడ్డి లు మాట్లాడుతూ కలకత్తా మెడికో హత్యాచార ఘటనపై పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్షాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. పోలీసుల నిర్లక్ష్యమే దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనకు కారణమైందన్నారు. తొలుత ఆత్మహత్య అంటూ బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన కళాశాల యాజమాన్యం, ఆతర్వాత పొంతన లేని వ్యాఖ్యలు చేసిందని తెలిపారు. ఈ అమానవీయ ఘటనపై మమత సర్కార్ సత్వర చర్యలు తీసుకోక పోవడంతో టీఎంసీ గుండాలు మరింతగా రెచ్చిపోయారన్నారు. టీఎంసీ శ్రేణులు బరితెగించి, హత్యాచార ఆనవాళ్లను చెరిపేయటానికి ప్రయత్నిస్తే, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆరోపించారు. టీఎంసీ గుండాలను కట్టడి చేయకుండా పోలీసులు పారిపోయారని విమర్శించారు. ఇప్పటికైనా దోషులను పట్టుకుని శిక్షించాలని వారు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, గుమ్మడిరాజుల రాములు, జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, ఓరుగంటి సాంబయ్య, కంచెర్ల కుమార్, వల్లెపు రాజు, రాజేందర్, జంపాల రమేష్, పద్మ, సూర్యనారాయణ, అశోక్, జగన్, సుదర్శన్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి

పీఆర్‌టీయూ టీఎస్ మండల సర్వసభ్య సమావేశం

ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి

వేలేరు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా రోడ్ల భానుప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పతంగి సమ్మయ్య

నవతెలంగాణ-వేలేరు:

పీఆర్‌టీయూ టీఎస్ వేలేరు మండల సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం జడ్పీహెచ్ఎస్ వేలేరు ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన హన్మకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ వల్లనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పీఆర్‌టీయూ సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. సర్వసభ్య సమావేశం అనంతరం వేలేరు పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రోడ్ల భానుప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పతంగి సమ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా లావుడ్య మురళి, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్.సుజాత, కార్యదర్శిగా ఎస్.పీటర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి, కాజీపేట మండల అధ్యక్షులు డి.మాలకొండ రెడ్డి, వీరప్రతాప్ లు వ్యవహరించారు. ఈసందర్భంగా మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రోడ్ల భానుప్రసాద్ రెడ్డి, పతంగి సమ్మయ్య లు మాట్లాడుతూ పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేయడంతోపాటు సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యవర్గానికి, మండల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో జడ్పీహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం జి. రాజన్న, జడ్పీహెచ్ఎస్ ఎర్రబెల్లి హెచ్ఎం ఎం.చంద్రమౌళి, మాజీ వేలేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెన్నం రవీందర్‌రెడ్డి, ఎర్ర తిరుపతి, వేలేరు మండల పీఆర్‌టీయూ టీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

గురుకుల పాఠశాల విద్యార్థులు తమదైన ముద్ర వేసుకోవాలి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ - శాయంపేట

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండల కేంద్రంలోని

ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఉత్సవ నిర్వహణ కమిటీ కోఆర్డినేటర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.ఓంబ్రహ్మం అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మధుసూదనచారి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కొత్తదనాన్ని సాధించడానికి సృజనాత్మకత పెంపొందించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు 24 గంటలు అందుబాటులో ఉంటూ, విద్యార్థులను తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిభావంతులు కావాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆణిముత్యంలా తయారు కావాలని, ఏ పని చేసినా తనదైనా ముద్ర ఉండాలని సూచించారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని దీనికి ఐపీఎస్ సాధించిన డీజీపీ పేర్వారం రాములు నిదర్శనమని అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులకు గురువులు, సెల్‌ఫోన్ కంప్యూటర్లు, గూగుల్ లాంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, అవకాశాలను



వినియోగించుకొని ఎదగడానికి ప్రతి విద్యార్థి ప్రయత్నించాలని సూచించారు. ప్రపంచాన్ని శాసించే వారిలో అతి చిన్న స్థాయి నుండి అతిపెద్ద శిఖరాలను ఎదిగిన వారి పేర్లను ఉదహరించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో మొగుళ్ళపల్లి మండలంలో గురుకుల పాఠశాలను నిర్మించానని, పూర్వ విద్యార్థులు వెళ్లి సందర్శిస్తే తెలుస్తుందన్నారు. పాఠశాలను చూసినప్పుడల్లా 60 ఏళ్లు వెనక్కి వెళ్లి చదువుకుంటే బాగుంటుందని అనిపిస్తుందని గుర్తు చేశారు. చదువును సార్థకం చేసుకున్న వాళ్లే ప్రతిభావంతులుగా తయారవుతారన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులకు శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గురుకుల సొసైటీ ఫార్మర్ సెక్రెటరీ మల్లయ్య భట్టు, జాయింట్ సెక్రెటరీ తిరుపతి, ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అమెరికాలో రాజేష్ మృతి పట్ల ఎమ్మెల్యే రేవూరి దిగ్భ్రాంతి

రాజేష్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే రేవూరి చొరవ

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండలానికి చెందిన ఏరుకొండ రాజేష్ అమెరికాలో మృతి చెందడం పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజేష్ మృతి పట్ల ఆయన వెంటనే స్పందించి రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి కార్యాలయంతో ఫోన్‌లోమాట్లాడారు . రాజేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్‌కు చెందిన ఏరుకొండ రాజేష్ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి గురువారం మృతి చెందిన విషయం తెలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురై వెంటనే రాజేష్ కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని, మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని వారి కుటుంబ సభ్యులను ఆయన కోరారు. అనంతరం వెంటనే హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ముఖ్యమంత్రి కార్యాలయంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి త్వరితగతిన తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరినట్లు, తాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లిన రాజేష్ విగత జీవిగా తిరిగి రావడం బాధాకరమని, వారి కుటుంబంలో తీరని విషాదం నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. రాజేష్ మృతదేహాన్ని ఇండియాకు సొంత గ్రామానికి తెప్పించడానికి ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీతో మాట్లాడి అమెరికా లోని ఇండియన్ ఎంబసీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విజ్ఞప్తి చేస్తూ ఏరుకొండ రాజేష్ మృతదేహాన్ని వారి స్వస్థలానికి పంపించేలా సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేయించేలా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ చూపారు.

మున్సిపల్ కార్మికులకు ప్రతి నెలా 5లోపే వేతనాలు ఇవ్వాలి





డివిజన్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇతర విభాగాలలో పనిచేస్తున్న హార్టికల్చర్ కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, మలేరియా కార్మికులు, ఇలా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ వరకే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో 4, 5, 6, 8, 9, 10. మున్సిపల్ డివిజన్‌లలో శనివారం మధ్యాహ్నం హాజరు పాయింట్లలో ధర్నాలు నిరసనలు చేశారు. ఈసందర్భంగా.మున్సిపల్ యూనియన్ నాయకులు డి.దామోదర్ వర్ధమాని శ్రీను మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఎండనగా వాననకా చలిలో ఎలాంటి పనిముట్లు, పరికరాలు, చెప్పులు, చీపుర్లు, యూనిఫామ్‌లు ఇవ్వకున్నా ఓర్చుకొని పని చేస్తున్నారన్నారు.అయినప్పటికీ ప్రతినెలా 5వతేదీన జీతాలు ఇవ్వకుండా, ప్రతి నెల 22 వతేదీ వరకే సానిటరీ ఇన్స్పెక్టర్లు సంబంధిత అధికారులకు అటెండెన్స్ సబ్మిట్ చేసినప్పటికీ ప్రతి నెలా 15, 17, 20 తారీకు వరకు జీతాలు ఇవ్వకపోవడం సరైంది కాదని విమర్శించారు. కావున ఇప్పటికైనా ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించకపోతే, 6వతేదీ నుండి సమ్మె చేయడానికి అయినా సిద్ధమని కార్మిక నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శ్రీను, మల్లయ్య, శ్రీధర్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ:

మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు తెలుపుతామని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య అన్నారు. గత రెండు మూడు నెలలుగా, గ్రేటర్ వరంగల్ లో హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, హార్టికల్చర్ కార్మికులకు, స్వచ్ఛ ఆటో కార్మికులకు,మలేరియా కార్మికులకు ప్రతి నెల 15 నుండి 20వ తారీకు మధ్య జీతాలు ఇస్తున్నారని ఈ నెలలో ఆగస్టు 17 వచ్చినా ఇంతవరకు వేతనాలు ఇవ్వలేదన్నారు ఫలితంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇచ్చే చాలీచాలని వేతనాలు కూడా కనీసం మొదటి వారంలో కూడా ఇవ్వడం లేదని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదో తారీకు లోపు జీతాలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పినప్పటికీ ఆచరణ రూపం దాల్చడం లేదని టి.ఉప్పలయ్య విమర్శించారు. అందువలన తప్పని పరిస్థితిలో సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5 గంటల సమయంలో ఐదు నిమిషాల పాటు టోకెన్ ధర్నా నిర్వహించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి. ఉప్పలయ్య కాజీపేట లోని సర్కిల్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ నెల నుండి ప్రతి నెలా 5వ తేదీ లోపల వేతనాలు ఇవ్వాలని, ఇతర పనిముట్లు యూనిఫామ్స్, రైన్ కోర్సు పి పి కిట్స్, వెంటనే ఇవ్వాలని, లేనట్లయితే కార్మికులు సమ్మె కైనా వెనకాడారని, అలాంటి పరిస్థితి వస్తే దానికి మున్సిపల్ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ కాజీపేట మండల ఉపాధ్యక్షులు రవీందర్, సుశీల్, శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.

న్యాయ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ తరపున యూనివర్సిటీ న్యాయ కళాశాల అప్లికేషన్ ఫీజును బార్ కౌన్సిల్ కు చెల్లించి ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లను కొనసాగించాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ అర కొర వసతులతో కనీస వసతులైన తరగతి గదులు, బ్లాక్ బోర్డులు, త్రాగునీరు మూత్రశాలలు, కోర్ట్ హాల్ సెమినార్ హాల్, హాస్టల్ వంటివి కూడా లేక విద్యార్థులు, బోధన సిబ్బంది తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి బార్ కౌన్సిల్ పేరు మీద కళాశాల డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ అప్లికేషన్ ఫీజు కట్టడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. లా కాలేజీ నడపడానికి నిబంధనలను కళాశాల యాజమాన్యం యూనివర్సిటీ రిజిస్ట్రార్లు మెయింటైన్ చేయకపోవడం, పేద మధ్యతరగతి విద్యార్థుల విద్య పట్ల అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం కళాశాల అడ్మిషన్లు ఆగిపోతే విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారవుతుందని, ఇక న్యాయ కళాశాల మూసి వేయడం తప్ప మరో మార్గం లేదని,వెంటనే బార్ కౌన్సిల్ అప్లికేషన్ ఫీజు కట్టి న్యాయ కళాశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసంవత్సరం అడ్మిషన్లు ఆగితే లా కాలేజ్ అగ్నిగుండమై రగులుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తహసిల్దార్ కు వినతి

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



న్యూశాయంపేట కంచరబండ ప్రాంతంలో గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి కాజీపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. న్యూశాయంపేట కందులబండ ప్రాంతంలోని సర్వే నెంబర్ 579 గల ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు అక్రమంగా ప్రవేశించి అందులో గుడిసెలు వేయించారని పర్మినెంట్‌గా హాల్ నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో ఆ భూమిలో సీపీఐ(ఎం) పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని పేద ప్రజల చేత గుడిసెలు వేయిస్తే నాలుగుసార్లు తొలగించి, గుడిసెలను తగలబెట్టారని, వేలాది రూపాయల పేద ప్రజల ఆస్తి నష్టం జరిగిందన్నారు. కాని నేడు అదే భూమిలో భూకబ్జాదారులు అక్రమంగా ప్రవేశించి ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, వెంటనే ఆ భూమికి హద్దులు నిర్ణయించి భూ కబ్జాదారుల నుండి ఆ భూమిని రక్షించి, ఇల్లు లేని పేద ప్రజలకు పంచాలని లేనిచో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని చక్రపాణి శనివారం కాజీపేట తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి. రియాజ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి.రియాజ్ అన్నారు. హనుమకొండలో శనివారం జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయం చైర్మన్ ఎండి రియాజ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. యువకులకు సివిల్స్, పోలీసు, బ్యాంకింగ్ ఉద్యోగావకాశాల కోసం స్టడీ మెటీరియల్ బుక్స్ అందుబాటులో ఉన్నాయా అనివిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలోనే మొక్కలు నాటారు. గ్రంథాలయం చుట్టూ పడారీ గోడ రెండు ఫీట్లు పైకి లేపితే ఇతరులు లోపలికి రాకుండా ఉండడం జరుగుతుందన్నారు. గ్రంథాలయాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళ అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు:

వేలేరు మండలంలోని జోగు జ్యోతి (45)మహిళ అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం జోగు జ్యోతి యొక్క భర్త లింగయ్య (50) 9 నెలల క్రితం మరణించడం జరిగింది. అప్పటినుండి జ్యోతి భర్త మరణాన్ని జీర్ణించుకోలేక మదన పడుతూ ఉండేది. జ్యోతికి ముగ్గురు కుమార్తెలు కాగా ఇద్దరికీ వివాహం జరిగింది. చిన్న కుమార్తె హైదరాబాదులోని ఒక షాపింగ్ మాల్ లో పనిచేస్తూ ఉండేది. కుమార్తెలు జ్యోతి కి ఎప్పుడు ఫోన్ చేస్తూ ధైర్యం చెప్పేవారు. కానీ ఈ నెల 11న కుమార్తెలు తల్లి అయిన జ్యోతికి ఫోన్ చేయడంతో ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చి వేలేరులో నివసిస్తున్న జ్యోతి ఇంటికి వచ్చి చూడగా ఇంటి వద్ద లేదు. బంధువుల దగ్గర వెతికి ఆచూకీ దొరకకపోవడంతో శుక్రవారం సాయంత్రం పోలీసు వారిని ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో మహిళ అదృష్టమైనన సంఘటన వెలుగులోకి వచ్చింది. జ్యోతి అదశ్యంపై కేసు నమోదు చేసి ఆచూకీ కోసం పోలీసు సిబ్బంది సహకారంతో ప్రయత్నం చేస్తున్నట్లు వేలేరు ఎస్సై సురేష్ తెలిపారు.



నాగరాజుకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన నస్పూరి నాగరాజు (కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి) ఇటీవల తలకు కణితి అయి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటిల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకపోయాడు. స్పందించిన మంత్రి శనివారం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి చేరుకొని నాగరాజును పరామర్శించారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితిపై విద్యాధికారులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్,మోత్కురి మహేష్ పాల్గొన్నారు.



నాట్య సౌగంధిక పురస్కార అవార్డ్‌కు ఆన్‌సాన్‌పల్లి చిన్నారి, ఎంపిక

ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆర్యాణి సకల కళా వేదిక(కరీంనగర్) ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి నృత్య కళా పోటీల్లో ఇటీవల భరత నాట్యంలో మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ గౌతమి నంది అవార్డు అందుకున్న విషయం విధితమే. తన నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని జాతీయస్థాయి నాట్య సౌగంధిక పురస్కార అవార్డుకు ఎంపికైంది. సెప్టెంబర్ 8న కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగే జాతీయ స్థాయి పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డుని అందుకోనుంది. కాగా తమ కూతురికి అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాబోయో రోజుల్లో మరిన్ని అవార్డులు గెలుచుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేసన్ పరిధిలో నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మహాదేవపూర్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలి

గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ- మరిపెడ


సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాలలో చేర్చే విధంగా ఆయన పోరాట వారసత్వాన్నికొనసాగించడానికి ఐక్యంగా కృషి చేయాలని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో గోపా ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 314 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన రాజ్యాధికారం కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన పోరాట వారసత్వాన్ని నేటి తరానికి నేర్పవలసిన బాధ్యత మన గౌడ కులస్తుల అందరిది ఉందన్నారు. భూస్వాముల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా బహుజన విముక్తి కోసం బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేసిన ఆయన చివరి వరకు ప్రజల పక్షాన పోరాడారని తెలిపారు. అలాంటి గొప్ప వీరుని జీవిత చరిత్రను పాలకులు పాఠ్యపుస్తకాలలో చేర్చకుంట కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగ విద్యలోకూడా మహనీయుల స్ఫూర్తిని కొనసాగించే విధంగా వారి ఆశయాలను ముందుకు పోయే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్. తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్ ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, మాజీ ఎంపీటీసీ గంధ సిరి అంబరీష, గోపా సంఘం మండల అధ్యక్షులు గంధసిరి కృష్ణ, భయగాని రామ్మోహన్ , లింగాల మహేష్ గౌడ్, గంధసిరి రవి, తదితరులు ఉన్నారు.

పెసా గ్రామ కమిటీలు బాధ్యతగా పనిచేయాలి

ఆదివాసి ప్రజాసంఘాల విజ్ఞప్తి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివాసి ప్రజా సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం1998 సంవత్సరంలో పేసా చట్టాన్ని తీసుక వచ్చి రూల్స్ ఫ్రేమ్ చేసింది. 2011 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు తయారుచేసి ద్వారా పెస గ్రామ కమిటీలు నిర్వహించి ఆదివాసి ప్రజలకు అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం చెబుతుంటే గ్రామాలలో ఉన్న పెస గ్రామ కమిటీలు అభివృద్ధి దిశగా అడుగులు వేయకుండా పేసా గ్రామ సభ తీర్మానాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. నిర్లక్ష్యం వీడి ఆదివాసీల అభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. చెరువులు కుంటలు, సైడ్ కాలువలు వివిధ అభివద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి పెసా సభలో తీర్మానం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు దనసరి రాజేష్, ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ కుంజ నరసింహారావు, ఆదివాసి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు పూనెం సందీప్, వజ్జ రవి, ఈసం రంగారావు, ఈగం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ హై స్కూల్లో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పేరెంట్స్ కి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో రాఖీ కట్టించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ కరస్పాండెంట్ శివశంకర్ డైరెక్టర్లు యాదగిరి జగన్ రెడ్డిలు పాల్గొన్నారు



వైద్యురాలిపై హత్యాచార ఘటన పట్ల నిరసన

నవతెలంగాణ-మహదేవపూర్



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కత్తా ఆర్ జికార్ మెడికల్ కళాశాలలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌమిత డెబనాథ్(31)పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 8న జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం మహాదేవపూర్ ఆస్పత్రిలో ఔట్ పేషెంట్ సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య డాక్టర్లు, సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఖండించారు. డాక్టర్ మౌమితపై జరిగిన దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అత్యవసర సేవలు మినహా సాధారణ అవుట్ పేషెంట్ సేవలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. డ్యూటీ డాక్టర్ విద్యావతి మాట్లాడుతూ వైద్యులపై, ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టా లన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అమానవీయ దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హెడ్ నర్సింగ్ ఆఫీసర్ వినయకుమారి మాట్లాడుతూ ఆసు పత్రులలో మహిళలకు, ఉద్యోగులకు రక్షణ కల్పిం చాలన్నారు. ఆసుపత్రి వైద్య ఆరోగ్య ఉద్యోగుల ప్రతి నిధిగా ఐసిటిసి కౌన్సిలర్ గాదే రమేష్ మాట్లాడుతూ డాక్టర్ మౌమితపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగ ణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని లేకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఆస్పత్రి నుంచి శ్రీపాదరావు చౌక్ వరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్ల కార్డులు చేత బూని, ముక్త కంఠంతో నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సింగ్ ఆఫీసర్ బాలమణి, నర్సింగ్ ఆఫీసర్లు, సిస్టర్లు, ఆస్పత్రిలో సేవలు అందిస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్టర్లు, లేబరేటరీ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాలి

- కమ్యూనిటీ మొబై లైజేషన్ అధికారి రమేష్

నవతెలంగాణ-రేగొండ



విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి సామల రమేష్ అన్నారు. శనివారం గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంటేరు చంద్రశేఖర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాల దశ నుంచే బాధ్యత గల పౌరుల తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులతో పాటు తమ తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో పౌరులు బాధ్యత గల అంశంపై చర్చించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లలను బాధ్యతగల విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని అన్నారు. ప్రతిరోజు పిల్లలతో చేయగలిగిన చిన్న చిన్న పనులను చేయిస్తూ వారిని ప్రోత్సహించాలని అన్నారు. స్వేచ్ఛ బాధ్యత గౌరవం దయ విలువలను నిత్యం మనం ఆచరించేటంలో పిల్లలకు ఆదర్శప్రా యంగా ఉండాలని కోరారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి చెందేందుకు తల్లిదండ్రులు వారి పిల్లలకు చేదోడువాదాడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బండి విజయేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ లక్ష్మి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఎఎంఓ) కాగిత లక్ష్మణ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి ?

- మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి రూ.3,310
- గ్రామీణ వారాంతపు సంతలో కిలో రూ.60కి విక్రయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఉల్లి ధర చుక్కలు చూడటంతో అటూ వ్యాపారస్తులు, ఇటూ వినియోగదారులు ఉల్లి ఘాటుకు తటుకోలేకపోతున్నారు. ఈ ఏడాది ఉల్లి పంట ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో మార్కెట్లో ధర చుక్కలు చూస్తుంది. దీంతో చేసేది లేక వ్యాపారులతో వినియోగదారులు వారంతపు సంతలో కేజీ ఉల్లికి రూ.60 చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. సీజన్ ముగిసిన ఉల్లి ధరల ఘాటు పెరగడమే తప్ప దిగి రావడం లేదు. సీజన్ ముగిసి దిగుబడులు తగ్గిన తర్వాత ఉల్లిధర పైపైకి ఎగబాకుతుంది. ఈ ఏడాది జనవరిలో రూ. 2వేలు దాటని ఉల్లి ధర మే తర్వాత రూ. 2500 దాటింది. జూన్ రెండోవారం నుంచి ఒక్కసారిగా ఉల్లి ధరలు ఎగిసిపడ్డాయి. ఏకంగా రూ. 3వేల మార్కు దాటిపోయింది. జూలై ముగుస్తున్న ధరలు మాత్రం తగ్గడం లేదు. సీజన్ ముగిసిన తర్వాత ధరలు పెరుగుతాయని భావించిన కొందరు రైతులు నిల్వచేసుకొని ప్రతివారం కొంత మేరా అమ్మకానికి మార్కెట్ కు తీసుకెళ్తున్నారు.భూపాలపల్లి మార్కెట్లో క్వింటాల్ గరిష్టంగా రూ.3,310 పలికింది. కనిష్టంగా రూ.2,670 ధర పలుకుతుంది.

తగ్గిన సాగు..

మండలంలో ఉల్లి సాగు తక్కువే ఎక్కువగా మంథని, పెద్దపల్లి,భూపాలపల్లి నుంచి సరఫరా చేసుకోవడం జరుగుతుంది. మండలంలో 30 ఎకరాల్లో ఉల్లి సాగుచేశారు. దీనికి తోడు పంట చేతి కొచ్చే సమయంలో వర్షాలు లేక బోర్లలో భూ గర్భజలాలు అడుగంటాయి. దీంతో దిగుబడి పూర్తిగా తగ్గింది. కోత ప్రారంభం సమయంలో కొందరు నేరుగా రైతుల దగ్గరకు వెళ్లి క్వింటాల్ రూ.1000 చొప్పున కొనుగోలు చేశారు. అప్పట్లో రైతుల వద్ద కొనుగోలు చేయని వారికి ఇప్పుడు ఉల్లి వారికి చుక్కలు చూపిస్తుంది. చిరు వ్యాపారస్తులు వారం తపు సంతలో గ్రామీణ అంగట్లో కేజీ ఉల్లిని రూ.50 నుంచి 60 మధ్య విక్రయిస్తున్నారు. సంతకు రూ.200 తీసుకెళ్తే ఉల్లికే రూ.50 పోగా, టమాటకు రూ.50పోతే, మిగితా రూ. వందకు ఏ కూరగా యాలు రాని పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలు కూరగాయాలు కొనాలంటనే జంకుతున్నారు.

నష్ట పోతున్నాం : నారాయణ రైతు

రైతులు పండించిన సమయంలో మద్దతు ధరలు లేక తక్కువ ధరకే అమ్ముకొని తీవ్రంగా నష్ట పోయాం. ఉల్లి అమ్మిన తర్వాత మార్కెట్లో వారం, వారం ధరలు పెరగ డంతో క్వింటాల్ వెంబడి రూ.2000 వరకు నష్టం చావి చూశాం. ఇంట్లో నిల్వ చేసుకుంటే మురిగిపోతుంది. రైతులు పండించిన ఉల్లికి ప్రతి ఏడాది కనీస మద్దతు ధర ఉండాలి.

కొనాలంటేనే భయమేస్తోంది

పెరిగిన ధరలను చూస్తే ఉల్లిని కొనలాంటేనే భయ మేస్తోంది. కూరగాయాల్లో ఉల్లి తప్పనిసరి కాని పెరి గిన ధరలకు తినడమే మానేసాం. రైతుల దగ్గర నుంచి తక్కువ ధరలకు కొనుగోలుచేసి గోదాముల్లో నిల్వ ఉంచి ధరల పెరుగుదలకు కారణమైన దళారి వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే ఉల్లి ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

- పోషమ్మ, గృహిణి

అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కతో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డీఎఫ్ఓ బత్తుల విశాల్‌తో కలిసి పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్ఓఎఫ్ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణీ అర్హులని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాల నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆర్ఓ ఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు, తదితరులూపాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ-దంతాలపల్లి

ఇటీవలే వివిధ ఆరోగ్య కారణాలవల్ల కుమ్మరి కుంట్ల, రేపోని, లక్ష్మీపురం, గ్రామాల్లో వివిధ కారణాల వల్ల నష్టపోయిన బాధితుల కుటుంబాలను పరామర్శించారు. శనివారం వారింటికి వెళ్లి వారు వారి కుటుంబాల సభ్యు లకు ప్రాగడ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా నాయకులు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లి పాఠశాలలో రక్ష బంధన్ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రక్ష బంధన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్న చెల్లెల అనుబంధానికి ఈ రక్షాబంధన్ పండుగ ఓ చిహ్నమని, ప్రపంచంలో సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాలొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, అర్జున్, శరత్, సునీత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు, ప్రసాదాల ద్వారా రూ. 4,03,000 ఆదాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంకు శ్రావణమాసం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో తరలొచ్చి పూజలు చేశారు. సుమారు 20వేల మంది వచ్చి స్వామివారిని దర్శిం చుకుని వివిధ పూజలు చేశారని, శనివారం వివిధ పూజలు, ప్రసాదాల ద్వారా రూ. 4,03,000 ఆదాయం సమకూరిందని దేవస్థానం సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.



మహాదేవపూర్ బంద్ విజయవంతం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూదేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా, మహాదేవపూర్ బందుకు పిలుపునివ్వడం జరిగింది. బందుకు స్వచ్ఛందంగా సహకరించిన మహాదేవపూర్ గ్రామ వ్యాపారసంస్థలకు, విద్యాసంస్థలకు, దుకాణదారులకు, హెూటల్స్, షాపింగ్ మల్స్‌కు, గ్రామప్రజలకు హిందూ సంఘాల ఐక్యవేదిక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో హిందూసంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామపంచాయతీలో శుక్రవారం రాత్రి భారీ వర్షాల కారణంగా చల్లా వెంకటయ్య ఇల్లు కూలిపోయింది. బాధిత కుటుంబాన్ని శనివారం మహాదేవపూర్ తాజా మాజీ జెడ్పిటిసి భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

'రైతులు వివరాలు అందజేయాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

రుణ మాఫీ కానీ రైతులు అందరు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారికి సంబంధిత పత్రాలు జత చేసి ఇవ్వాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి శనివారం రైతులను కోరారు, రైతు సమాచార పత్రంతో పాటు కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు, కొత్త ఆన్లైన్ రేషన్ కార్డు(ఉన్నచో), పట్టాదారు పాసు పుస్తకం, రుణ ఖాతా పుస్తకంతో 09.12.2023 నాటి రుణ ఖాతా వివరాలు(01.12.2023 నుండి నేటి వరకు స్టేట్మెంట్) సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమర్పించాలని రైతులను కోరారు.



సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నిరుపేద ప్రజలను ఆదుకునేందుకే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని, ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం జనగామ మండలంలోని గోపరాజుపల్లి, పెద్దపహాడ్, గానుగుపహాడ్ తదితర గ్రామాల్లో అవసరార్థులకు ఆయన నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సౌడబోయిన అజయ్ చిన్న వయసులో ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలు విరుగగా ఇన్‌ఫెక్షన్ రావడంతో పాటు క్యాన్సర్ సోకడంతో కాలు తీసివేశారు. కృత్రిమ కాలును అమర్చేందుకుపెద్ద మొత్తంలో డబ్బులు అవసరం పడడంతో గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కిరణ్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రూ.1,50,000 ఎల్‌వోసీ మంజూరు చేశారు. సదరు ఎల్‌ఓసిని కిరణ్ కుమార్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గానుగుపహాడ్ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం సిద్ధిరాములు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కిరణ్‌కుమార్ గౌడ్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.ఐదువేల నగదు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కర యాదగిరి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యాసిన్, సత్తయ్య, బండ సిద్ధప్ప, మాజీ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నరేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు రాజిరెడ్డి, యూత్ అధ్యక్షులు నరేష్ గౌడ్, పెద్దపహాడ్ మాజీ సర్పంచ్ శ్రీలత శ్రీధర్ రెడ్డి, కొమరయ్య కడకంచి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థి హత్యకు నిరసనగా ర్యాలీ ప్రదర్శన

నవతెలంగాణ- జనగామ

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పీజీ విద్యార్థి హత్య కు నిరసనగా డాక్టర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థిని హత్య అత్యాచారాన్ని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా డాక్టర్లు శనివారం తమ విధులను బహిష్కరించారు. అలాగే విద్యార్థులు తమ తరగతులను బహిష్కరించి డాక్టర్లతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక రైల్వే స్టేషన్ నుండి నెహ్రూ పార్క్ మీదుగా ఆర్టీసీ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ర్యాలీని చేపట్టారు.వైద్య విద్యార్థినిలే హత్యకు నిరసనగా ర్యాలీ లో విద్యార్థులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేయడంతో పాటు, తమకు రక్షణ కల్పించాలంటూ వారు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు వైద్యులు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు జిల్లా ప్రజలందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

మతతత్వ రాజకీయాలను అంతమొందించాలి

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు ఎన్.మూర్తి



నవతెలంగాణ-పాలకుర్తి

మతతత్వ రాజకీయాలను అంతమొందించేందుకు ప్రజాస్వామ్యులందరూ ఏకం కావాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు ఎన్. మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి గ్రామానికి చెందిన వామపక్ష నాయకులు గుమ్మడ రాజుల సాంబయ్య, తాళ్లపెల్లి మల్లయ్య, పోలాస సోమయ్య, అంబోజు సోమయ్య, కోతి సుధాకర్, కొనకటి కళింగరాజు లతో పాటు తదితరులు సీపీఐ(ఎంఎల్ లిబరేషన్ లో చేరారు.ప్రజా ఉద్యమాల సారథి సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ను బలోపేతం చేయాలని, పార్టీ కేంద్ర సభ్యులు, తెలంగాణ నిర్మాణ గైడ్ ఎన్.మూర్తి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజాతో కలిసి మూర్తి మాట్లాడుతూ అవినీతి అవకాశవాద, మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు అందించాలని సూచించారు. దేశంలో, రాష్ట్రంలో మతతత్వ రాజకీయాలు ప్రమాదకరంగా మారాయని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలను సంసిద్ధం చేయాలన్నారు. చారిత్రక ఉద్యమ నేపథ్యం కలిగిన పాలకుర్తిలో విప్లవ రాజకీయాలను, ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, షేక్ హసన్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.


సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శిగా సాంబయ్య ఎన్నిక

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జనగాం జిల్లా నూతన కార్యదర్శిగా గుమ్మడిరాజుల సాంబయ్య ఎన్నికయ్యారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. జిల్లాలో లిబరేషన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర కమిటీ సభ్యులు మూర్తి సమక్షంలో జిల్లా కమిటీని పున:నిర్మాణం చేసినట్లు తెలిపారు. గత మూడు దశాబ్దాల కాలం పాటు వామపక్ష ఉద్యమంలో ఆయన కొనసాగారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఏ.రజిత, జీడి సోమయ్య, కొతి సుధాకర్, మల్లయ్య, పోలాస సోమన్న, కళింగ రాజు తదితరులు ఎన్నికయ్యారని తెలిపారు.

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జీ సి. విక్రమ్

నవతెలంగాణ-జనగామ



జైళ్లలో ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ అన్నారు. శనివారం జిల్లా జిల్లా కేంద్రంలోని సబ్ జైలును జడ్జి సందర్శించారు. ప్రతి ఖైదీని వారి కేసు రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా కొంతమంది ఖైదీలు రెండు మూడు కేసులు ఉండటం, వారి కేసులు ఇతర జిల్లాలో ఉండటాన్ని పరిశీలించారు. ఖైదీల సెక్యూరిటీ, ఎస్కార్ట్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఎలా పరిష్కరించాలో జైలు సూపరింటెండెంట్‌కు తెలియజేశారు. అదేవిధంగా ఖైదీలకు మంచి ప్రవర్తనతో ఎలా మెలగాలో చెబుతూ (బియ్యం) పీడీఎస్ కేసులో వచ్చినవారు ఇంకొకసారి రావద్దని సలహా ఇచ్చారు. విడుదల అయిన తర్వాత మంచి ప్రవర్తనతో ఉండాలన్నారు. ఖైదీలకు చట్టాలపై అవగాహన, హక్కుల గురించి వివరించారు, అలాగే జైలు కిచెన్ లో వండిన వంటలను పరిశీలించారు. వాటర్ పొల్యూషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. జైల్లో టెలిఫోన్ ఉన్నదా అలాగే కంప్లైంట్ బాక్సులు వినియోగించుకోవాలన్నారు. నేరుగా జడ్జీలే వచ్చి ఆ బాక్స్‌లను ఓపెన్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ కృష్ణ కాంత్, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిలర్ శ్రీహరి లు పాల్గొన్నారు.

చిల్పూర్‌గుట్టలో.. కన్నుల పండువగా కళ్యాణం

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని సన్నిధానంలో శ్రావణమాసం పురస్కరిం చుకుని శనివారం వార కళ్యాణం వేద మంత్రోచ్చరణాలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈకార్య క్రమంలో ఈఓ బి.లక్ష్మీ ప్ర సన్న, అశోక్, ఆల యకమిటీ సభ్యులు, అర్చ కులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగా చార్యులు, క్రిష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆదాయం పెంచేందుకు అధికారులు కృషి చేయాలి



అధికారుల సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మున్సిపల్ ఆదాయం పెంచేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో పురపాలక కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పన్నులు వసూలు, ట్రేడ్ లైసెన్స్, ప్రచార హోర్డింగ్స్ అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, రెంటల్ ఛార్జీస్, జరిమానాల పై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటు ఆదాయం పెంచాలన్నారు. సంవత్సరానికి రెండు సార్లు పన్నుల వసూళ్లు తప్పనిసరిగా క్రమబద్ధంగా జరగాలని, పన్నుల వసూళ్లలో జాప్యం తగదన్నారు. లైసెన్స్ ల జారీ, రెన్యూవల్ కొరకు , పన్నుల వసూళ్ల కొరకు మేళా నిర్వహించాలన్నారు. భవన నిర్మాణాల అనుమతులు నిర్ణీత వ్యవధిలో ఇస్తూ, లేఅవుట్స్ చేయని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు తొలగింపు చేస్తూ నివేదిక అందించాలన్నారు. మున్సిపాలిటీ లో 5 వార్డు లను ఎంపిక చేసి అన్ని రంగాలలో ప్రగతి సాధించిన వార్డు లకు అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి న ఉత్తమ వార్డు లకు ప్రశంస పత్రాలు అందజేస్తామన్నారు. ఆగస్టు 17వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని నెల రోజుల పాటు పొడిగించడం జరిగిందన్నారు. ప్రతి వార్డు లోను ప్రతి శుక్రవారం ఫ్రై డే - డ్రై డే నిర్వహించాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పనిచేయని కూలర్ లలో నీరు నిలిచి దోమ లార్వా పెరుగుతుందని సంబంధిత పనికి రాని వస్తువులను తొలగించాలన్నారు. పందులు మున్సిపాలిటీ కి దూరంగా ఉంచాలని, అదే విధంగా వార్డు ల వారీగా సమావేశాలు నిర్వహించి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తలు తెలియజెప్పాలన్నారు. డెంగ్యూ కేసులు ఉన్న చోట ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అదే విధంగా గతంలో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టి మొక్కలు లేనిచోట నాటుతూ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మున్సిపాలిటీ ని సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. మురుగు కాలువలు పూడిపోయిన చోట దోమ లార్వా పెరుగుతుందని, మురుగు నీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలతో ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకూడదు

సీజనల్ వ్యాధులతో ప్రజలు ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకూడదని వైద్యులు సకాలంలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో సీజనల్ వ్యాధులు వైరల్ జ్వరాలు డెంగ్యూ మలేరియా వ్యాధులను నియంత్రించేందుకు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్వరాలతో ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోరాదని వైద్యులు సకాలంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వసతిగృహాలు పాఠశాలలు సందర్శించాలని ప్రతి విద్యార్థికి రక్తపరీక్షలు నిర్వహించి అందుకు తగినట్లుగా వైద్యాన్ని అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందని, వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అందుకు తగిన మైక్రో ప్లైడ్స్ మందులు, అంబులెన్సు వంటివి ముందే సమకూర్చుకోవాలన్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాలలో తప్పనిసరిగా రక్త పరీక్షల శాంపిల్స్ సేకరించాలని తెలియజేశారు. రిజిస్టర్లు నిర్వహించాలని ప్రతి కేసు వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ఆకస్మిక తనిఖీలు చేపడతామని నిర్లక్ష్యం తగదు అన్నారు. అవసరమైతే అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లకు కూడా అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా జ్వరాలతో ఏ ఒక్కరూ మతిచెందరాదన్నారు. వైద్యులు దేవుళ్ళతో సమానమని ఎంతో విలువైన ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయని సంగతి మర్చిపోరాదన్నారు. హాస్పిటల్ వారీగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ సరిత, డి ఆర్ డి ఓ వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు, వసతి గృహాలను స్వచ్ఛదనం-పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలను స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో వసతి గృహాల పర్యవేక్షణ పై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాలను మరో నెల రోజులపాటు పొడిగించినందున పాఠశాలల్లో వసతి గృహాలలో చెత్తాచెదారం తొలగించాలని మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందజేసే ఆహార పదార్థాల సరఫరా స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా భోజనశాలను పరిశుభ్రంగా ఉంచాలని నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తూ అవసరమైతే వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డు నిర్వహణ చేపట్టాలని వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులచే నమోదు చేయించాలన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో సరిత, డి ఆర్ డి ఓ వసంత, డి ఈ ఓ రాము, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్, సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, దయానందరాణి, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల పెన్నిధి.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..



నేడు 374వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

బహుజనులను ఐక్యం చేసి, బహుజన విప్లవ వీరుడు గా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి బహుజనుల పెన్నిధిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చెరగని ముద్ర వేసుకున్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాశాపురం గ్రామంలో 1650 ఆగస్టు 18న పాపన్న జన్మించాడు. బాల్యంలోనే పాపన్న గౌడ్ తండ్రి మృతి చెందడంతో సాంప్రదాయంగా వచ్చిన గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో సమాజంలో చోటు చేసుకున్న ఆర్థిక అసమానతులను బహుజన వర్గాల ప్రజల సమస్యల పట్ల పాపన్న ఆకర్షితుడయ్యారు. కుల కట్టుబాట్లకు వ్యతిరేకంగా సమాజంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా అడుగులు వేశాడు. చాకలి నరసన్న, గుమ్మడి గోవిందు, మంగలి మాసన్న, కోత్వాల్ మీరు సాబ్, జక్కుల పెరుమాండ్లతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసి స్వయం ప్రతిపత్తి సాధనకు ఉద్యమించాడు. పాత కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్వాయిపేటలో 1695లో తాటికొండ కోట నిర్మించి ఆ రోజుల్లో సైనిక స్థావరాలు ఏర్పాటు చేయడం విశేషం. బాల్యంలోనే సర్వాయి పాపన్న సర్దార్‌గా, విప్లవ వీరుడుగా బహుజన కులాల రారాజుగా కీర్తింపబడ్డాడు. షాపురంలో కోట నిర్మించి ఖిలాషాపూర్ గా పేరును సాధించాడు. కరీంనగర్, హుస్నాబాద్ నుంచి కాకుండా చేర్యాల, కొలనుపాక మీదుగా భువనగిరి వరకు రాజ్యాన్ని విస్తరింప చేశాడు. సామాజిక న్యాయం కోసం, నిజాం రాజులపై గెరిల్లా తరహా పోరాటాలు నిర్మించుకున్నాడు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండలోని కొండవాలులో నీటి నిలువ కోసం చెక్ డ్యాం నిర్మించడం మరో విశేషం. సర్వాయి పాపన్న కొలిచే ఎల్లమ్మ ఆలయాన్ని హుజురాబాద్‌లో నిర్మించుకున్నాడు. రాజ్యాన్ని విస్తరిస్తున్న క్రమంలో భువనగిరి నుంచి గోల్కొండ వైపు పాపన్న దృష్టి సాధించాడు. గోల్కొండ కోటపై విజయ బావుటా ఎగురవేసి బహుదూర్షాను మట్టుబెట్టాడు. ఈ క్రమంలోనే నిజాం కత్తికి శిరస్సు సమర్పించి అమరుడయ్యి బహుజనుల గుండెల్లో చిరస్మరణీయుడయ్యాడు. గౌడ సమాజానికి బహుజన ఆశాజ్యోతిగా, విప్లవ వీరుడుగా, చైతన్య దీపికగా నేటికీ ప్రజల హృదయాల్లో వెలుగొందుచున్నాడు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు అధికారికంగా జరుపుకోవాలని కల్లుగీత కార్మిక సంఘాల ఐక్య పోరాట ఫలితమే.

పాలకుర్తిలో పాపన్న గౌడ్ కాంశ్య విగ్రహం

బహుజన విప్లవ పోరాట వీరుడుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంశ్య విగ్రహాన్ని పాలకుర్తిలో 2018లో ఏర్పాటు చేసి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్నప్పటికీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో గల ట్యాంకుబండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో గత పాలకులు నిర్లక్ష్యం చేసి గీతా కార్మికులను అవమానపరిచారనే విమర్శలు ఉన్నాయి.

సెలవు దినంగా ప్రకటించాలి

సర్దార్ సర్వాయి పాపన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మూల వెంకటేశ్వర్లు గౌడ్



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలను ప్రకటించాలి. అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించి గ్రామాలకు విస్తరింప చేయాలి. పాఠ్యపుస్తకాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను పూర్తి స్థాయిలో పొందుపరచాలి. జిల్లా, నియో జకవర్గ కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న పేరున మ్యూజియం ఏర్పాటు చేయాలి. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టి ట్యాంకుబండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

పాపన్న కోటలను పర్యాటక కేంద్రాలుగా గుర్తించాలి

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి, నలమాస రమేష్‌గౌడ్



బహుజన విప్లవ వీరుడు, పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన కోటలను పర్యాటక కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలి. పాపన్న పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలోని గీతావృత్తి చేసుకొని గీతా కార్మికులందరికీ ప్రభుత్వం సేఫ్టీ మోకులను అందించాలి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టి గెజిట్‌ను అధికారికంగా ప్రకటించాలి.

పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

కమ్మగాని రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

బహుజన విప్లవ వీరుడు పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలి. గీత కార్మిక సంఘాలన్ని సమన్వయంతో జయంతి వేడుకలను ఐక్యమత్యంగా ఒకే చోట నిర్వహించుకోవాలి. పాపన్న పోరాట స్ఫూర్తితో గీతా కార్మికులు ఐక్యమత్యంగా పనిచేసే జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టే విధంగా ఉద్యమించాలి.

పాపన్న పోరాట స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

మొలుగూరి యాకయ్య గౌడ్, విఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు



పాపన్న పోరాట స్ఫూర్తితో బహుజన విద్యార్థి ని విద్యార్థులను అండగా నిలిచేం దుకు సేవా కార్యక్ర మాలను ప్రారం భించాం. పాఠ్య పుస్తకాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను పూర్తి స్థాయిలో పొందుపరిచి విద్యార్థిని విద్యార్థులకు అవగా హన కల్పించాలి. పాపన్న కోటలకు రక్షణ కల్పించాలి.



ప్రజాసమస్యలపై పాలకవర్గం స్పందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిమోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

సైడ్ డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకుండా మురికి కంపు కొడుతున్నప్పటికీ పాలకమండలి పట్టించుకోవడంలేదని సీపీఐ(కం) జిల్లా కార్యదర్శిమోకు కనకా రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ ఆఫీస్ లో శనివారం పట్టణ కమిటీ సమావేశం బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో సుమారుగా ఒక లక్ష కు పైగా ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. పట్టణంలో సమస్యలన్ని పేరుకుపోయినా పట్టించుకోకుండా పాలకవర్గం ఉందని మండిపడ్డారు. జనగామ పట్టణంలో ఎక్కడ చూసినా మోరీలు తీయకపోవడం, దోమల మందు కొట్టకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం వంటి సమస్యలు ఉన్నాయన్నారు. అలాగే పట్టణంలో ఎక్కడ చూసినా కోతుల, కుక్కల బెడద అధికంగా ఉందన్నారు. వీటితో ప్రజలు గాయాల పాలవుతున్నారన్నారు. ప్రజల అభివృద్ధిని మరిచిపోయి పాలక మండలి సభ్యులు కమిషన్ల కక్కుర్తిలో మునిగిపోయారన్నారు. లక్షల రూపాయలు పెట్టి చీట కోడూరు డ్యామ్ దగ్గర మంచినీరు అందిస్తామని ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేశారు కాని ఆ వాటర్ ప్రజలకు అందించడంలో పాలకమండలి పూర్తిగా విఫలం అయిందన్నారు. పారిశుద్ధ్యం శానిటేషన్ సిబ్బందిని పెంచకపోవడం వలన సైడ్ డ్రైనేజీ కాలువలు చెత్తతో మురికి కంపు కొడుతున్నాయన్నారు. ఇప్పటికైనా పాలకమండలి అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, మంగ బీరయ్య, పందిళ్ళ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యా సదస్సు అభినందన సభను విజయవంతం చేయాలి: టీపీటీఎఫ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఆగస్టు 18 న టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జనగామలోని సెంట్ మేరీ హై స్కూల్ లో నేడు(ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి జరిగే విద్యా సదస్సు- ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల అభినందన సభ విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎస్ఎస్ రాజులు ఉపాధ్యాయులను కోరారు. శనివారం సదస్సు సన్నాహక సమావేశం స్థానిక ఉమాపతి భవన్ లో జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన జరుగగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ విద్యాసదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా సమాజం పట్ల ఉపాధ్యాయుల కర్తవ్యాలను గుర్తు చేస్తూ, సామాజిక మార్పులో ఉపాధ్యాయుని పాత్ర పైన చర్చిస్తూ వారిని కార్యోన్ముఖులను చేయడానికి విద్యా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనే అంశం పై ప్రొఫెసర్ సి.కా శీమ్, సమకాలీన జాతీయ ఆర్థిక పరిస్థితులు అనే అంశం పైన ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి ప్రసంగిస్తారన్నారు. ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు వై.వజ్రయ్య ఎండీ. అంకుశావలీ, జిల్లా కార్యదర్శులు యూ.శ్రీహరి, బాణోతు వెంకన్న, ఎ.రాజారెడ్డి, ఎం.ప్రభాకర్, రాజయ్య శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.



డీసీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డిని శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసి అధికార ప్రతినిధి వేముల మల్లేశం, ప్రచార కార్యదర్శి ఈదులకంటి వెంకటరెడ్డిలు కలిసి పలు అంశాలపై డీసీవోకు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారి పరిధిలోని బచ్చన్నపేట పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవకతవకల పట్ల విచారణ చేయాలని కోరారు.

నేటి విద్యా సదస్సును విజయవంతం చేద్దాం: టీపీటీఎఫ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేయింట్ మెరీస్ హైస్కూల్ లో విద్యా సదస్సు అభినందన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీ హరిలు సంయుక్తంగా లింగాల ఘణపురం మండల అధ్యక్షులు మాచెర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కంతి రాజయ్య లతో కలిసి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సదస్సులో "సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర" , "సమకాలీన జాతీయ ఆర్థిక పరిస్థితులు" అనే అంశాల మీద వక్తలుగా ప్రొఫెసర్ సి.కాశీమ్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు ఎ.నరసింహా రెడ్డిలు ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టీపీటీయఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.అశోక్ కుమార్, పి. నాగిరెడ్డి హాజరవుతారన్నారు. కావున అదిక సంఖ్య లో ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

క్రికెట్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబర్చిన పోలీసులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాస్థాయిలో 18విభాగాలకు సంబంధించిన ఉద్యోగులతో జరిగిన క్రికెట్ పోటీల్లో జిల్లా పోలీసులు రెండో స్థానంలో నిలిచామని ఎస్సై బొల్లం వినయ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో తనతో పాటుగా పోలీస్ స్టేషన్ నుంచి కానిస్టేబుల్ మస్సి కుమారస్వామి కూడా పాల్గొన్నారన్నారు. రెండో స్థానంలో నిలిచిన తమకు జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందుకున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ జి వేణు ఇరువురిని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం ఆగస్టు 18, 2024
www.navatelangana.com

సంక్షిప్త వార్తలు...



గ్రంథాలయాలే ఆధునిక దేవాలయాలు

హై కోర్టు అడ్వకేట్ ఎం విప్లవకుమార్

నవతెలంగాణ -మరిపెడ

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, పుస్తకం మనిషిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని హై కోర్టు అడ్వకేట్ విప్లవ కుమార్ అన్నారు. ప్రతీ విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. చిల్లంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో శనివారం పూర్వ విద్యార్థి బద్ది గణేష్ రూ.20 వేల విలువైన లైబ్రరీ పుస్తకాలు అందజేశారు. సోషల్ యాక్టివిస్ట్ విజయ్ హాజరై మాట్లాడుతూ... మనిషిని ప్రగతి వైపు నడిపించేవి పుస్తకాలేనని అన్నారు. డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం పెరుగుతుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థిని గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంద జయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ కవిత, రవీంద్ర కుమార్ ,ఆర్ యాకయ్య, సామ్సన్ సుధాకర్, కన్న భాస్కర్, ఎండీ రహీమున్నీసా, గ్రామ పెద్దలు మేకల కృష్ణ, గాదె వెంకట్ రెడ్డి, సిరాజ్, సంధు అశోక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

20న మానుకోటలో జాబ్ మేళా...

జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 20వ తేదీన జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని హెటిరో ల్యాబ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ లో అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 18-28 ఏండ్ల మధ్య ఉన్న అభ్యర్థులు అర్హులు అన్నారు. జూనియర్ టెక్నీషియన్, అప్రెంటిషిప్ పోస్టుకు ఐటిఐ, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, డిప్లొమా మెకానికల్, జూనియర్ కెమిస్ట్‌కు బీఎస్సీ కెమిస్ట్రీ, జూనియర్ ఆఫీసర్‌కు ఎంఎస్సీ ఆర్గానిక్, ఇనార్గానిక్, అనలిటికల్, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. సంవత్సరానికి రూ.2లక్షల నుండి రూ.3లక్షల వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు 20వ తేదీన ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు స్థానిక నూతన కలెక్టరేట్‌లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్‌తో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు సంస్థ హెచ్ఆర్ దుర్గాప్రసాద్ 8121040350 లో సంప్రదించొచ్చని సూచించారు.

టీ-హబ్‌కు రక్త నమూనాలు పంపించాలి

డీఎంహెచ్ఓ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రైవేట్ ఆస్పత్రిలో డెంగ్యూ బాధితుల రక్త నమోనాలు టీ-హబ్‌కు పంపిం చాలని డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్ ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ నమోదయ్యే అవకాశం ఉన్నదని జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్స్ లో ప్లేట్‌లెట్స్ తగ్గుతున్న వారి వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి తెలియపర్చాలని సూచించారు. ప్రతి కేసును డెంగ్యూగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ నిమిత్తం తెలంగాణా డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించాలని అన్నారు. ప్రతి హాస్పిటల్‌లో అందించే సేవలు, బెడ్ చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించేలా జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజామాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండల కేంద్రంలో ఆటో యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆటో యూనియన్ సమావేశం నిర్వహించి సంఘం అధ్యక్షులుగా చిరగాని సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం సురేష్, ప్రధాన కార్యదర్శిగా వీరగాని మల్లేష్, కార్యదర్శిగా జలగం గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనాథ వృద్ధురాలిని ఆదుకున్న దంపతులు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని శేరిపురం పంచాయతీ మర్రిగూడెం గ్రామానికి చెందిన 90 ఏండ్ల వృద్ధురాలు జాటోత్ ధస్లీ పక్షవాతంతో నడవలేని అచేతన స్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు భూక్య బాలు-సరిత దంపతులు శనివారం సదరు వృద్ధురాలిని పరామర్శించి రూ.5116 ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. భర్త, కుమారులు చనిపోగా ఉండటానికి ఇల్లు లేక పూరి గుడిసెలో దిక్కుతోచని స్థితిలో ఉంటున్న నిరుపేద ధస్లీ కి ఆర్థిక సహాయం చేసి దాతృత్వం చాటుకున్న బాలు దంపతులను పలువురు అభినందించారు. ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పందించి దస్లీకి ఇల్లు సౌకర్యం కల్పించాలని, లేదంటే అనాథ ఆశ్రమంకు తరలించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, తాప్రియా, వల్మ రవి, పూల్ సింగ్, రాంబాబు, రమేష్‌హరి సింగ్, చిన్ని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ చేయూత

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల పరిధిలోని చిన్న ముప్పారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ ఆధ్వర్యంలో పాఠ శాలల విద్యార్థులకు ప్రేరణ, ఐఐటీ, జేఈఈ, లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఫౌండేషన్ సేవా సైనికులు పలువురు మాట్లాడుతూ.. నిర్దిష్ట గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చని అన్నారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు చేయూతగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తమ ఫౌండేషన్ వాట్సాప్ నెంబర్ 7892782387లో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి బి రవీందర్, ఎ రమేష్, జె నాగరాజు, ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్, నాగేష్, తారీఖ్ ఖాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య ద్వారానే...

మరిపెడ హెచ్ఎం అనంతరావు

నవతెలంగాణ -మరిపెడ

విలువలతో కూడిన విద్యను విద్యార్థుల్లో పెంపొందించినప్పుడే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామని మరిపెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం విదార్థులలో విలువల పెంపు ఆవశ్యకమని, తల్లిదండ్రులు కూడా స్వేచ్ఛ, బాధ్యత, గౌరవం, దయ లాంటి విలువలను ఆచరించి పిల్లలకు ఆదర్శప్రాయంగా నిలవాలని అన్నారు. విదార్థుల ప్రతిభా పాటవాలను సమీక్షించారు. ఈ సందర్భంగా చిత్ర లేఖన ప్రదర్శన ఏర్పాటు చేసి పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, మంజుశ్రీ పాల్గొన్నారు.

మరిపెడ జెడ్పీహెచ్ఎస్‌లో 'రక్షా బంధన్'

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక రకాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ రక్షాబంధన్ ఆత్మీయ, అనురాగాలకి ప్రతీక అన్నారు. ఒకరి కొకరు రక్షగా ఉండి, అందరు కలసి ఈ దేశానికి రక్షగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయ బృందం నందిగామ జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా బేగం, సురేష్, బాబు రావు, రాజకుమారి, మంజుశ్రీ, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవంగర మండల వ్యవసాయ అధికారిగా స్వామి

నవతెలంగాణ-పెద్దవంగర



పెద్దవంగర మండల వ్యవసాయ అధికారిగా గుగులోతు స్వామి శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన జిల్లా వ్యవసాయ కార్యాలయంలో టెక్నికల్ ఏవో విధులు నిర్వహిస్తు, పెద్దవంగరకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఏఈవోలు, మండల ఫర్టిలైజర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పగిడిపాల రమేష్, ఉపాధ్యక్షుడు గుంటుక వెంకన్న, గౌరవ అధ్యక్షుడు కొడకంటి నాగరాజు, సభ్యులు జాటోత్ గోపాల్ నాయక్, బొల్లు వీరన్న, దేవసాని దామోదర్, కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మెరబోయిన అనిల్, మన గ్రోమోర్ మేనేజర్ మంచినీళ్ల సురేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జ్వరంతో బాలుడు మృతి



తరుణ్ (ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన తూళ్ళ రాజు, రమ దంపతుల కుమారుడు తరుణ్ (4) విష జ్వరంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. బాలుడి తల్లి, తండ్రులు తెలిపిన మేరకు.. తరుణ్ మూడు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు.బాలుడ్ని శుక్రవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సమాచారం తెలుసుకున్న బాలుడు తల్లి తీసుకెళ్లారు. బాలుడిని చూసిన వైద్యాధికారి రక్త పరీక్షలు చేసి, భయపడనవసరం లేదన్నారు. మెరుగైన వైద్యం కోసం బాలుడి ఆధార్ నెంబర్ , తీసుకొని మరుసటి రోజు ఆసుపత్రికి రమ్మని చెప్పారు. శుక్రవారం అర్ధరాత్రి బాలుడికి చలి జ్వరం, పిడుచు రావడంతో చికిత్స కోసం దగ్గరలో ఉన్న ఆర్ఎంపి దగ్గరకు తీసుకువస్తుండగా మార్గం మధ్యంలోనే మతి చెందాడు. బాలుడి మతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. నాలుగు రోజుల క్రితం గ్రామంలో ఇసంపల్లి గణేష్ (4) అనే వ్యక్తి విష జ్వరంతో మతి చెందిన ఘటన మరువకముందే మరో బాలుడిని విష జ్వరం బలిగొనడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

వైద్యురాలి హత్యా ఘటనపై వెల్లువెత్తిన నిరసనలు



ఆస్పత్రులు బంద్, వైద్యుల ర్యాలీ, నిరసన











నవతెలంగాణ-మహబూబాబాద్

కోల్‌కతా ఆర్‌జికార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యా ఘటనపై మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. శనివారం మహబూబాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో వైద్య సేవలు నిలిపివేసి ప్రదర్శనలతోపాటు నిరసనలు తెలిపారు. మానుకోట లోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి వద్ద ప్రారంభమైన నిరసన ప్రదర్శన అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం సెంటర్‌లో నిరసనతోపాటు సమ్మె చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, డాక్టర్ సౌజన్య ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ రాథోడ్, డాక్టర్ రూప్ లాల్, డాక్టర్ ప్రమోద్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, డాక్టర్ వెంకట్రాములు, డాక్టర్ అనిల్ గుప్తా, డాక్టర్ తల్లాడ సతీష్, డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు : కొలకత్తాలోని ఆర్‌జికార్ మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ గూడూరు మండల కేంద్రంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. అయోధ్యపురం, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం, కంబాలపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు యమున, ప్రత్యూష, విరాజిత, మౌనిక రాంబాబు, శివ, మురళీ, ప్రతిభ, నరేష్, డీపీఎంఓ లవరాం, పిహెచ్ఎన్ మేరి, హెచ్ఈఓ లోక్యానాయక్, అరుణ, హేమలత, హెల్త్ అసిస్టెంట్స్ సర్దార్ బాబు, నరేందర్ రెడ్డి, లాలూ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

మరిపెడ : కలకత్తా ఆర్‌జికర్ హాస్పిటల్‌లో పిజి వైద్యురాలిపై జరిగిన పాశవిక అత్యాచారం, హత్యకు నిరసనగా శనివారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఆరోగ్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రాణాలు పోస్తున్న డాక్టర్లకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ముఖ్యంగా మహిళా వైద్యులపై దుండగులు అత్యాచారం జరిపి, హత్య చేసిన ఘటన దేశానికి అవమానకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దోషుల వెనకాల ఎవరున్నా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి, పల్లె దావఖాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : కలకత్తా లో ఇటీవల జరిగిన వైద్యురాలి హత్యకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా శనివారం తొర్రూరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ సెంటర్, కూరగాయల మార్కెట్, అన్నారం రోడ్డు, బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 24 గంటలు వైద్య సేవలు నిలిపివేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తున్న వైద్యులపై ఇలాంటి చర్యలు సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన నిబంధనలు, ప్రత్యేక చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఒక మహిళ ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రంలో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి, దాడి చేసిన దుండగులను ఇంత వరకు గుర్తించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు రామ్ నర్సయ్య, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ స్వరూప్ కుమార్, డాక్టర్ భూక్య అనిల్, డాక్టర్ బోడా కిరణ్, డాక్టర్ వినీల్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నాగా కార్తీక్, డాక్టర్ సురేష్, డాక్టర్ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : కలకత్తా మహిళా డాక్టర్ హత్య, అత్యాచారం చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం తొర్రూరు ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలి

తొర్రూరు : మహిళ వైద్యులకు రక్షణగా 24 గంటలు పోలీస్ పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శనివారం జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జాతీయ మెడికల్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వ డాక్టర్స్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ఉగ్గంపల్లి మెడికల్ ఆఫీసర్స్, స్టాప్ అసోసియేషన్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ 24 గంటల నాన్ ఎసెన్షియల్ మెడికల్ సర్వీస్ బంద్ పిలుపుమేరకు తొర్రూర్ ఏరియా హాస్పిటల్ స్టాఫ్, పిహెచ్సి హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ఫీల్డ్ స్టాప్, పారామెడికల్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

గార్ల: కలకత్తాలో ట్రెయినీ డాక్టర్‌పై హత్య చార ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ వైద్య అధికారి హన్మంతరావు డిమాండ్ చేశారు. కలకత్తాలో ట్రైని డాక్టర్ పై హత్య చార ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా డాక్టర్లు చేపట్టిన అందోళనకు మద్దతుగా స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హన్మంతరావు మాట్లాడుతూ ఇలాంటి అమానవీయ ఘటన పై అక్కడి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యులు అన్నపూర్ణ, సిబ్బంది స్వాతి, మెరిస్సి, రమాదేవి, సజియా, సవిత, ఉపేందర్, స్పందన, నాగమణి, జ్యోతి తదితరులు ఉన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

డీఎంహెచ్ఓ మురళీధర్

నవతెలంగాణ-తొర్రూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు ఓపి, ఐపీలకు సంబంధించి నివేదికలు పంపాలని ఆదేశించారు. మందులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు, మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మీరాజ్, జ్వలిత, ప్రియాంక, మానస, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన చట్టాలను అనుసరించి పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచించారు శనివారం మహబూబాబాద్ జిల్లా పరిధి సీఐలు, డీఎస్పీలతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రేవ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ గ్రేవ్ కేసులు , మర్డర్, రేప్, పోక్సో కేసుల గురించి అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు నూతన చట్టాలను అనుసరిస్తూ దర్యాప్తు పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతాల వారికి సైతం అవగాహన కల్పించాలని అన్నారు. నిందితుండికి శిక్ష పడినపుడే ప్రజలకు పోలిస్‌శాఖ పై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, డీసీఆర్‌బీ సీఐ సత్యనారాయణ, సీఐలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను శనివారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ రత్నమాలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు పిల్లల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో దోమల నివారణకు టీమోఫాస్ స్ప్రే చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆహార నియమాలు, పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించారు. ప్రిన్సిపాల్ రత్నమాల కోరిక మేరకు వాష్ రూమ్ వాటర్ సమస్యను పరిష్కరించాలని వార్డ్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్ రాము, సుధాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, మహేందర్, ఏసిటీ సృజన తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుతాయి

మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

ఆయుర్వేదానికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని, ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ తొర్రూర్ సహకారంతో లయన్స్ సేవా భవన్‌లో వయోవృద్ధుల ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 106మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ రామచంద్రయ్య పాల్గొని మాట్లాడారు. సమాజానికి ఆయుర్వేదం ఆవశ్యకత గురించి వివరించారు. తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల సేవలను కొనియాడారు. అనంతరం ఆయుర్వేద వైద్యశాల సీనియర్ డాక్టర్ పాలడుగు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆయుర్వేద వనమూలికలు, ఆయుర్వేదం గొప్పతనం, ఆయుర్వేద జీవన విధానం గురించి వివరించారు. ఆయుర్వేద వైద్యశాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ రవికుమార్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రవణ్ కుమార్, ఫార్మసిస్టులు కిషన్, రమేష్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ బాలాజీ, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు నవీన్, రమేష్, శంకర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజలింగం, సరేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐగా నాగేశ్వరరావు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐగా నాగేశ్వరావు నియామకం కాగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం

పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కొత్తపేట సెక్షన్ నాగారం తండా, నర్సాతండా గ్రామాల్లో రైతుల పొలాల దగ్గర శనివారం విద్యుత్ శాఖ-పొలంబాట కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. డీఈ పెరుమళ్ల పెల్లి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ప్రసంగించారు. ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తలు వహించాలని అన్నారు. స్తంబాలను, కరెంటు వైర్లను తడి చేతులతో ముట్టుకోరాదు అని తెలిపారు. ఏదైనా ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోతే విద్యుత్ సిబ్బందికి తెలపాలని సూచించారు. అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, రైతులు భద్రత సూత్రాలు, విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. రైతులు బావి మోటార్స్‌వద్ద కెపాసిటర్స్ వాడాలని వివరించారు. దీంతో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రామునాయక్, ఏడీఈ కురవి రమేష్, ఏఈ కొత్తపేట సుమన్, సబ్ ఇంజినీర్, విద్యుత్‌శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి : అఖిలపక్షం

నవతెలంగాణ-బయ్యారం



సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని దొరన్న విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగింది. అఖిలపక్ష పార్టీల నాయకులు గౌని ఐలయ్య, మండ రాజన్న మాట్లాడుతూ.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16న శంకుస్థాపన చేసి రోల్లపాడు చెరువు, బయ్యారం చెరువులను రిజర్వాయర్స్‌గా మార్చి ఏజెన్సీ ప్రాం తాల వ్యవసారంగానికి నీరు అందిస్తామని చెప్పి కాలయాపన చేసి అన్యాయం చేశాడని అన్నారు. రోల్లపాడు చెరువులో శిలాఫలకం భక్త రామదాసు ప్రాజెక్టు శిలాఫలకం ఒకే రోజు వేసి శంకుస్థాపన చేశారన్నారు. భక్త రామదాసు ప్రాజెక్టు 11 నెలల్లో పూర్తి చేసిన ప్రభుత్వం తొమ్మిదేళ్లు గడిచినా సీతారామ ప్రాజెక్టు పనులకు అతిగతి లేకుండా పోయిందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నుండి నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం పాలేరుకు, అక్కడి నుంచి ఆంధ్రకు నీళ్లు పంపించే విధంగా ఉన్న కాలులను ఆగమేగాల మీద పూర్తి చేయడం ట్రైల్ రన్ చేయడం చూస్తే ఏజెన్సీ మండలాల పై ఉన్న వివక్ష అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత డిజైన్ అమలు చేయకుండా, రోల్లపాడు చెరువును రిజర్వాయర్‌గా, బయ్యారం చెరువుని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్న డిజైన్ మార్చి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. పాత డిజైన్స్ ప్రకారం రోల్లపాడు చెరువును రిజర్వాయర్‌గా, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారుస్తూ ఏజెన్సీ మండలాల వ్యవసాయ భూములకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు జడ సత్యనారాయణ, వై యాకన్న, నామ బాబురావు, రామచంద్రుల మురళి, తోకల వెంకన్న, కొదుమూరి నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- మండల వైద్యాధికారి డాక్టర్ అరుణ్

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా దోమలు, క్రిమి కీటకాల పెరుగుదలను అరికట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ అరుణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని బుధరావుపేట, ధర్మారావుపేట గ్రామాలలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో వాటిని అరికట్టే దిశలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. దోమలు వ్యాప్తి నివారణకు గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పలు రకాల దోమల మందులను పిచికారి చేసి, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాయిల్స్ వేయించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు రక్త పరీక్షలు చేసి అందుకు అనుగుణంగా మందులు పంపిణీ చేసినట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మారావుపేటపల్లె డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది కనక లక్ష్మి సుజాత, భాస్కర్, జ్యోతి, కార్యదర్శులు దోమల రజిత, నరహరి అనిత పాల్గొన్నారు.



శ్రీ మహాత్మా హై స్కూల్ బోనాల సంబరాలు

నవతెలంగాణ-రాయపర్తి

మండలకేంద్రంలోని శ్రీ మహాత్మా హై స్కూల్‌లో శనివారం బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో, శివసత్తులు, పోతరాజు వేషధారణలో అందరిని అలరించారు. స్కూల్ కరస్పాండెంట్ కుంట రమేష్ బోనాల పండుగ ప్రాముఖ్యతను, గ్రామ దేవతల గురించి పిల్లలందరికీ చక్కగా వివరించారు. ప్రిన్సిపాల్ సరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర పండుగగా అభివర్ణించారు. ఈ పండుగను అందరూ నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ విశిష్టత గురించి పిల్లలకు తెలియజేశారు. విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను రంజింప చేశాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకర్, ఐత రాజు, సరిత, అనిత, పద్మ లావణ్య, శమీమ్ ఇతరులు పాల్గొన్నారు.

సురేష్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్టతండాకు చెందిన గుగులోతు సురేష్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ హనుమ కొండలోని హెల్త్‌ప్లేస్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సురేష్‌ను పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సోమారం మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, అన్నారం పెద్ద తండా గ్రామ బూత్ కన్వీనర్ మోహన్ నాయక్ ఉన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు సంధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం దశదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరసయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్ల దాసు కుమార్, పర్వతగిరి మండలం తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ నరసయ్య పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన తుంగ వెంకటయ్య, అర్షం కిష్టయ్య మృతి చెందగా శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మెరుగు వెంకన్న, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు,రంగు కుమార్, మాజీ వార్డ్ మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, జంగిలి బాబు, బొట్ల కిష్టయ్య, బట్ల శ్రీకాంత్, బట్ల భాస్కర్, కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలం కొత్తపల్లి లో బూర్గు మొగిలి మృతి చెందగా శనివారం పిఏసిఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా వారి కుటుంబాన్ని పరామర్శించి 4000 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆలయ ఛైర్మన్ కమ్మగోని సుధాకర్, గౌడ కుల పెద్దమనిషి తాళ్లపెల్లి యాదగిరి, కిష్టచారి, రాజబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ తల్లి సరోజన మతి చెందగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే తక్కలపల్లి రాజేశ్వరరావు శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా సీనియర్ నాయకులు తాటికాయల నరసయ్య కుమార్తె అకాల మతి చెందగా నర్సయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పట్టాపురం ఏకాంతం, పాయిలి యాకన్న, గొల్లపల్లి సంతోష్ కుమార్, బత్తిని జలంధర్, బత్తిని దేవేందర్, చీమల చంద్రయ్య, బిక్షపతి, రంగు కుమార్, నవీన్, వీరస్వామి, సుధాకర్, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో నేడు (18)న ఉదయం 7నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు సహకరించాలని వీధిదీపాలు అమర్చుట, మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దూపతండాలో శనివారం పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన నలుగురు వ్యక్తులు బానోతు రమేష్, బానోతు వెంకన్న, బానోత్ మహేందర్, దరంసోతు ధూలియ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'శ్రీసాయి విజ్ఞాన భారతి'లో రాఖీ వేడుక

అధికారులకు రాఖీలు కట్టిన విద్యార్థినులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని లేబర్ కాలనీకి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు శనివారం పలు ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారులకు వారు స్వయంగా తయారు చేసిన రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాఖీ పండుగ సందర్భంగా నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్, జిల్లా అగ్నిమాపక కేంద్ర కార్యాలయం, వరంగల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అధికారులకు రాఖీలు కట్టినట్లు తెలిపారు. అన్నా చెల్లెళ్ల మధ్య, అక్క తమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ గొప్పతనాన్ని, దేశ ప్రజలంతా సోదర భావంతో మెలగాలన్న ఆకాంక్షతో ఈ రక్షాబంధన్ వేడుకలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య కిట్లను గౌడ గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. ములుగు మండలం జంగాలపల్లి కాటమయ్య గుడి వద్ద కాటమయ్య కిట్టు శిక్షణ అధికారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని గీత కార్మికులకు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందం రెడ్డి, ఎక్సైజ్ సీఐ ఎం సుధీర్ కుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం శిక్షణ ఇవ్వడం ఇచ్చారు. అనంతరం ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతానికి 100కాటమయ్యకిట్లు వచ్చాయని,రెండవ విడతల్లో అందరికీ వస్తాయని తెలిపారు. రాజకీయాలకతీతంగా కాటమయ్య కిట్ల ద్వారా అర్హులకు న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ముంజల బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ జాతి ముద్దుబిడ్డ ఐఏఎస్ బూర వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లు తయారుచేసి ప్రభుత్వానికి అందజేసిన మనజాతి ముద్దుబిడ్డ బూర వెంకటేశం గౌడ్ అని అన్నారు. కాటమయ్య కిట్లు పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. నేడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఏరియా పండ్ల పంపిణీ

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కీర్తిశేషులు రుద్రబోయిన రవికుమార్‌గౌడ్ జయంతి జ్ఞాపకార్థం శనివారం ఏరియా హాస్పిటల్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్ చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాజేందర్‌గౌడ్, జిల్లా నాయకులు మున్సిపల్లి కుమార్‌గౌడ్, కక్కెర్ల అశోక్‌గౌడ్ మల్లేష్‌గౌడ్, సారయ్యగౌడ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చాలి

జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్ అన్నారు. మండలలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాల కోనాపురంలను జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్ సందర్శించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి పాఠశాలలో జరుగుతున్న పేరెంట్, టీచర్ మీటింగ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్‌కు తల్లిదండ్రులు విధిగా అత్యధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చాలని, స్వేచ్ఛ, బాధ్యత, గౌరవం విలువలను ఆచరించడంలో పిల్లలకు తల్లిదండ్రులు ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలు బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. పాఠశాల అభివద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మనుపాటి పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు ముత్తినేని శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు కిషోర్, రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాసరెడ్డి, కౌషీర్, ఆంజనేయులు, అజాం, సుష్మ, సిఆర్పీ లు సంపత్, స్వామి వీఓఏ మమత పాల్గొన్నారు.

పెండింగ్ ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి

టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి గొంది రాజేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట



గత కొంతకాలంగా ఉపాధి కూలీలకు చెల్లించకుండా పెండింగ్లో ఉన్న కూలీ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డికి పెండింగ్ ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబందించిన బిల్లులను వెంటనే చెల్లించాలని, వేసవిలో తీవ్రమైన ఎండలను లెక్కచేయక ఉపాధిహామీ పనులు చేసిన వారికి మూడు నెలలు గడిచినా ప్రభుత్వం ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే కేంద్రం నుండి నిధులు తక్కువగా వస్తున్నాయని తెలిపుతూ వచ్చిన నిధులనుండైనా పనికి తగ్గ వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనం అన్నారు. పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కూలీల డబ్బులు చెల్లించాలని, లేకుంటే తెలంగాణా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యువకులు చేరుకుల శ్రావణ్, గొంది నవీన్, గొంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలి

జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సుధాకర్

కాటాపూర్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

నవతెలంగాణ-తాడ్వాయి



ప్రభుత్వ పాఠశాలల బలుపేతానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని కాటాపూర్ జెడ్పిహెచ్ స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అన్నారు. శనివారం మండలంలోని కాటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరుగుదల, పాఠశాలల అభివద్ధి, మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల అభివద్ధి పనుల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ.. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరయ్యేలా చూడాలని, పాఠశాల అభివద్ధి కార్యక్రమాల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని కోరారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం ప్రతినెలా మూడో శనివారం జరుగుతుందని, తల్లిదండ్రులందరూ హాజరై పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యాపరమైన పురోగతి అభ్యాస ఫలితాల సాధన, పాఠశాల సౌకర్యాల మెరుగుదల, మధ్యాహ్న భోజనం వంటి గురించి చర్చించుకుని పాఠశాల అభివద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు పాలకుర్తి రోజా రాణి, ఉపాధ్యాయులు గోరంట్ల రాజేష్, సక్రు నాయక్, జీవన్ లాల్, సుతారి పాపారావు, కె సమ్మయ్య, అక్బర్ పాషా, జైపాల్, పేరెంట్స్ గండు బిక్షపతి, ఓర్సు ఎల్లయ్య, ఉపేందర్, సాయిరి శ్రీను, రియాజ్, వడ్కపురం సారయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి పీఏసీఎస్ పాలకవర్గాన్ని రద్దు చేయాలి

అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్

నవతెలంగాణ-నల్లబెల్లి



నల్లబెల్లి పీఏసీఎస్ పాలకవర్గాన్ని వెంటనే రద్దు చేసి పీఏసీఎస్‌లో అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి అవినీతి సొమ్మును రికవరీ చేసి రైతులకు భరోసాను కల్పించాలని ఎంసీపీఐ (యూ)నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మహమ్మద్ రాజాసాహెబ్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వ్యవసాయాన్ని అభివద్ధి పరిచి రైతుల సమగ్ర అభివద్ధికి పాటు పడాల్సిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షకులే భక్షకులుగా మారిన తీరు క్షమించరాదని, అవినీతి, అక్రమాలకు కారణమైన వారిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది రైతులు పోలీసుస్టేషన్‌లో పాలకవర్గంపై ఫిర్యాదు చేస్తుండగా బాధిత రైతులను భయపెట్టడం సమంజసం కాదన్నారు. ఒక నల్లబెల్లి సొసైటీ పరిధిలోనే కాకుండా నర్సంపేట డివిజన్‌లో గల సొసైటీలలో కూడా అవకతవకలు జరిగాయని, దీనిపై అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో జరిగిన రైతు రుణమాఫీ తదితర లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమార్ చేశారు. లేనిపక్షంలో డివిజన్ వ్యాప్తంగా రైతులను, రైతు సంఘాలను ఏకం చేసి ఉద్యమ ప్రణాళికను ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమంలో మంద సంజీవ, శ్రీధర్ బాబు, సుధారాణి, ఐలయ్య, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మంగపేట



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో గౌడ్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏజెన్సీ గౌడ్ హక్కుల సంఘం అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం నాయకులు లోడే శ్రీనివాస్ అధ్యక్షతన గౌడ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లో నిద్రాణమై ఉన్న సామాజిక స్పృహను తట్టి లేపి చైతన్యపరిచి ప్రజా సంక్షేమం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి గౌడుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. గొప్ప నాయకునిగా పాలకునిగా సేవలందించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను ఆదివారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని కావున ఈ కార్యక్రమాని మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న గౌడ్‌లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం నాయకుడు పూజారి రాజు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ భూములను బహుజనులకు పంచి పేదల ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) వరంగల్ జిల్లా కన్వీనర్ నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు. శనివారం అండర్ బ్రిడ్జి వద్దగల ఓంకార్ భవన్‌లో జరిగిన సమావేశంలో నర్ర ప్రతాప్ మాట్లాడుతూ సంపద ఉత్పత్తికి ప్రధానమైన భూమి 7శాతమున్న అగ్రవర్ణాల చేతిలో ఉంచుకొని అటు రాజ్యాధికారాన్ని ఇటు సంపదను అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే ప్రజలు పోరాడి సాధించుకుంటారని హెచ్చరించారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు కనకం సంధ్య, మల్లికార్జున్, అయిత నగేష్, నర్సయ్య, రవి, ఐలయ్య, గోవర్ధన్, హేమలత పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక, నమోదు శిబిరం

జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా

నవతెలంగాణ-ములుగు

మహిళ,శిశు,దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కోసం ఈనెల 21,22,23 తేదీల్లో అలింకో వారిచే లబ్ధిదారుల ఎంపిక, నమోదు శిబిరం నిర్వహించబడుతుందని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా శనివారం తెలిపారు. ఈ శిబిరం తేదీ వివరాలు ఈ నెల 21న ములుగులో ఉదయం 10గంటల నుంచి గిరిజన భవన్ బండారపల్లి రోడ్డులో, 22న పసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి, 23న ఏటూరు నగరంలో 10 గంటల నుండి గిరిజన భవన్ లో నిర్వహించబడుతుందన్నారు.ఈ ఎంపిక, నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 3, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు కాపీలు, యూఐడీ కార్డులతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9550135694, 9849390877 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.





హరిహర క్షేత్రంలో డాక్టర్ గాంధీ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

హరిహర క్షేత్రాన్ని నిర్మించి ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా సంవత్సరం పాటు కొనసాగించిన డాక్టర్ పోలవరం మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ దంపతులను శనివారం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు నూతన వస్త్రాలను కానుకగా అందించి ఘనంగా సన్మానించారు. సంవత్సర కాలం నుండి ప్రతి శనివారం స్వచ్ఛందంగా పని చేస్తూ వంటలు తయారు చేసి ప్రజలకు అందిస్తున్న వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఏ లోటు లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిరాటకంగా కొనసాగించిన మాచినేని రాధాకిష్ణ దంపతులను కూడా నూతన వస్త్రాలతో సన్మానించారు.



భూపాల్‌నగర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఎంపీఓ గ్రామ సందర్శన

నవతెలంగాణ-ములుగు

భూపాల్ నగర్ గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ ములుగు మండల నాయకులు జన్ను దేవేందర్ శనివారం ఎంపీఓ రహీముద్దీన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే ఎంపీఓ ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను ఎంపీఓకు వివరించారు. వెంటనే మౌళిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యల గురించి తెలుపగానే గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ కతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములుగు ఎన్పీడీసీఎల్ ఏఈ సాయి కిష్ణ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని ములుగు సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ సాయికిష్ణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33కేవీ విద్యుత్ లైన్, సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు జరుగనున్న నేపథ్యంలో ఈ అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. ఆ సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మహబూబాబాద్
ఆదివారం ఆగస్టు 18, 2024
www.navatelangana.com

డాక్టర్‌పై హత్యాచార ఘటన నిందితులను అరెస్ట్ చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 9న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాలో వైద్యవిద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగాంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. రోజురోజుకి మహిళలపై అరాచకాలు పెరిగిపోతున్నాయని అన్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ సిద్ధు, ప్రకాష్, దినేష్, మహేందర్, భరత్, భూషణ్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మురళీనాయక్ కలిసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

నవతెలంగాణ-గూడూరు

జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను టీయూడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండల కమిటీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టి యుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండల మొదటి మహాసభలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం విధితమే. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ను కలిసి స్వీట్ అందజేసి సన్మానించడం జరిగింది. గూడూరు ఏజెన్సీ మండల జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు, డబుల్ బెడ్ రూములు కేటాయించాలని విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే మురళి నాయక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య, మండల కోశాధికారి కుందూరు కరుణాకర్ రెడ్డి, కార్యవర్గ ముఖ్య నాయకులు కన్న వెంకటేశ్వర్లు, దేసు నరేష్, ఈసం సురేష్, భూక్య నరసింహ, భీమగాని యాదగిరి, గంధసిరి రవి, బుర్గు నవనీత్, పానుగంటి అజయ్, అంబటి ప్రసాద్ పాల్గొన్నారు.

తొర్రూరులో బంద్ పాక్షికం, ప్రశాంతం

నవతెలంగాణ- తొర్రూరు

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తొర్రూర్ పట్టణంలో హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాడుల్లో మరణించిన హిందువులకు మద్దతుగా శనివారం పట్టణ బంద్ కు పిలుపు ఇచ్చారు. ఆయా సంఘల బాధ్యులు, ఉదయం నుండి పట్టణంలో తిరుగుతూ పటిష్టంగా బంద్ నిర్వహించారు. వ్యాపారస్తులు బంద్ పాటించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మైనార్టీగా ఉన్న హిందువులపై మూకుమ్మడి దాడులు చేస్తూ మారణ కాండ సృష్టించారని, హిందువులు తమ ఐక్యత చాటాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. హిందూ ఐక్య వేదిక పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా శనివారం వ్యాపార సంస్థలు, హెూటల్లు బంద్ చేసి సహకరించినందుకు వ్యాపార వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చలువాది సత్యనారాయణ, కస్తూరి పులేందర్, కొలుపుల శంకర్, కాగు నవీన్, ఇమ్మడి రాంబాబు, అలిషేరు రవి, రాజస్థాన్ యువమంచ్ నాయకులు కేవ్‌సింగ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

గుడూరు గ్రామపంచాయతీ పరిధి చంద్రగూడెంకు చెందిన పసునూరి రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ, గూడూరు మాజీ సర్పంచ్ నునవాత్ రమేష్ శనివారం పరామర్శించారు అనంతరం ఆర్థిక సాయం అందజేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మెగాస్టార్ యువసేన వ్యవస్థాపకుని జయంతి వేడుక

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షులు పాషా అన్నారు. మెగా పవర్ యువసేన వ్యవస్థాపకుడు కీర్తిశేషుల నడిగడ్డ యాదగిరి జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో రామకృష్ణ థియేటర్ ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెగా పవర్ యువసేన గౌరవాధ్యక్షులు, సలహాదారులు, యువసేన సోదరులు యాదగిరితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షులు పాషా, గౌరవ సలహాదారులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, ఎనగందుల సంతోష్ , మాలే మోహన్ రావు, బండారి వెంకన్న , కొండ్లె ఉమేష్, జక్కుల శంకర్ ప్రసాద్, సతీష్, జలకం శివ, తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రం లో బంగ్లాదేశ్‌లో హిందువులపై మరియు హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బీజేపీ,ఏబీవీపీ, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్,హిందూ ఐక్య వేదిక జరిగిన బంద్ లో వర్తక,వ్యాపార సంస్థలు మరియు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాకల. మునిందర్,బజరంగ్ దళ్ మండల నాయకులు గూడూరు.దుర్గాప్రసాద్, విశ్వహిందూ పరిషత్ గంగపురం. చంద్రదీప్, హిందూ వాహిని గూడూరు. నితిన్, బీజేపీ గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి, మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్, బీజేపీ మండల కోశాధికారి తుపాకుల పరుశరామ్, బీజేపి మండల ఉపాధ్యక్షుడు వజ్జ. రవి, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మట్టి తొవ్వకాలను ఆపాలి !

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో గుండెపూడి గ్రామ శివారున ఉన్న మాపట్టాభూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలను కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గుండెపుడి గ్రామానికి చెందిన దళిత రైతులు వడ్లకొండ మల్సూర్ , వడ్లకొండ వీరన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడుతూ గుండెపుడి గ్రామ శివారు430 సర్వే నెంబర్లు లో ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం మాకు 30 గుంటలో చొప్పున దళితులకు భూమి ఇచ్చిందని తెలిపారు. మా వ్యవసాయ భూముల్లో మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మాకు తెలియకుండా జెసిబి లతో అక్రమంగా మట్టితోవ్వకాలను జరిపి వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ అక్రమ తవ్వకాలను ఆపాలని అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కొంతమంది మట్టి మాఫియా గాళ్లు జెసిబీలు పెట్టి ట్రాక్టర్లతో వందల ట్రిప్పులు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ భూమిని బొందల గడ్డగా మార్చాలని ఇదేమిటని ప్రశ్నించినందుకు జెసిబీ, ట్రాక్టర్లు ఓనర్లు మాపై దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే ఆపాలని అధికారులను కోరారు.

ఇదేమి స్వచ్ఛదనం-పచ్చదనం ?

అపరిశుభ్రతతో ప్రజలకు పాట్లు

నవతెలంగాణ- ఇనుగుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇనుగుర్తి మండలంలో ఇటీవల చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నామమాత్రంగా నిర్వహించారు. చెరువులను వాటి పరిసరాలను శుభ్రం చేయడం. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడడం. దోమలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. మండలంలోని అయ్యగారిపల్లి,చిన్న ముప్పారం, కోమటిపల్లి, చిన్ననాగారం, ఇనుగుర్తి గ్రామాలలో చెరువు కట్టలు, ప్రధాన రహదారుల చుట్టుపక్కల దుర్వాసన విజంభిస్తుంది. బజారులు మురికి కూపాలుగా మారాయి. మండల పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం తూతూ మంత్రంగా సాగిందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

మండల కేంద్రం నుంచి అన్నారం వెళ్లే రోడ్డు మార్గంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎదుట డ్రైనేజీ కాలువ మురికి నీరు నేరుగా రోడ్డుమీదికి వస్తున్నాయి. కాలువలోనీ మట్టి పేరుకొని నీరు బయటకు పోవడం లేదు.గ్రామ ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.గల్లీ వాసులు నీరు నిలుస్తున్నాయని, దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు వస్తున్నాయని శుక్రవారం రాత్రి కాలువలోని నీరు వెళ్ళటానికి రోడ్డును ధ్వంసం చేశారు. అటువైపు వెళుతున్న ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని భావిస్తున్నారు. త్వరగా సమస్యను పరిష్కరించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం...



రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం. గ్రామాలలోని డ్రైనేజీకాలువలు, రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్యం మెరుగుకు మరింత ప్రాధాన్యత ఇస్తాం.

-బీపీ లక్ష్మీకాంత్, ఇనుగుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి

తొర్రూరులో ట్రాఫిక్ సమస్యలు తొలగేనా ?

ట్రాఫిక్ సమస్యల తో ప్రజలు, వాహనదారుల ఇక్కట్లు
ప్రధాన రహదారిపై పనిచేయని సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్

నవతెలంగాణ-తొర్రూరు



దినదినాభివద్ధి చెందుతూ జిల్లాలోనే రెండో స్థానములో నిలిచింది. ఈ పట్టణం గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న తొర్రూరు జిల్లాల విభజనలో భాగంగా డివిజన్ మరియు మున్సిపాలిటీగా, డివిజన్ కేంద్రంగా ఏర్పాటయింది. డివిజన్ కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో దీని పరిధిలో గ్రామాల, తండాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం తొర్రూరు పట్టణానికి వస్తూ పోతుంటారు. అభివద్ధిలో ముందంజలో ఉంది. ప్రజలు నిత్యవసర వస్తువులు, ప్రభుత్వ, ప్రవేట్ దావఖానులకు వివిధ జిల్లాలకు బస్ ప్రయాణం చేయడానికి ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రజలు డివిజన్ కేంద్రానికి వస్తూ పోతుంటారు. తొర్రూర్ బస్టాండ్ నుండి ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్, హైదరాబాద్, నర్సంపేట, వివిధ జిల్లాలు, మండలాలకు ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థులు, ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుంటారు. తొర్రూరు పట్టణంలో ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య ప్రజలకు తలనొప్పిగా మారింది. దీంతో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి వ్యాపా రస్తులు, దాతలు ముందుకు వచ్చి బస్టాండ్ సెంటర్‌లో పోలీసుల సహకారంతో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ట్రాఫిక్ అదుపు చేసేవారు. దాతలు , వ్యాపారస్తుల సహకారంతో ఏర్పాటైన పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ప్రతిరోజు పర్యవేక్షణ చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూసేవారు. అలాంటి కంట్రోల్ రూమ్ నేడు పనికి రాకుండా పోయిందని ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఉన్నత అధికారులు,ప్రజా ప్రతినిధులు పోలీస్



కంట్రోల్ రూమ్ పునరుద్ధించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పాల కేంద్రం , టీచర్ కాలనీ, బస్టాండ్ సెంటర్, అన్నారం సెంటర్, అంబేద్కర్ సెంటర్ ,దుబ్బ తండ వరకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇటీవల తొర్రూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో రెండు షాపులలో దొంగలు పడ్డారు. సీసీ కెమెరాలు లేకపోవడం ద్వారా దొంగతనం చేసింది ఎవరని గుర్తుపట్టలేక పోతున్నారు. అలాగే తొర్రూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువ అవడంతో అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో తొరూరు మున్సిపల్ పట్టణంలో బస్టాండ్ సెంటర్ ,అన్నారం సెంటర్, అంబేద్కర్ సెంటర్ వద్ద 13 లక్షలతో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది కూడా నిరుప యోగంగా ఉంది. దీంతో ఇటీవల కాలంలో అంబేద్కర్ సెంటర్లో ప్రయివేట్ బస్సు ప్రమాదానికి గురైంది. అన్నారం రోడ్డు, బస్టాండ్, పాలకేంద్రం సెంటర్ల వద్ద జరిగిన ప్రమాదాల్లో కొంతమంది ప్రాణాలు సైతం వదిలారు. అంతేకాకుండా 13 లక్షల రూపాయలతో ట్రాఫిక్ సిగ్నల్ కట్టడం ద్వారా నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవచూపి ట్రాఫిక్ సిగ్నల్ పునరుద్ధించి ట్రాఫిక్‌ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కషి చేస్తా..

: ఉపేందర్, ఎస్సై, తొర్రూరు



అందరి సహకారంతో తొర్రూరు పట్టణంలో ఉన్న పోలిస్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫి క్ సిగ్నల్ సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసు కువెళ్లి పరిష్కరిస్తా. పట్టణంలో రహదారులపై వాహనాలను నిలపరాదని, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో పుట్పాతుల ఆక్రమణను తొలగిస్తాం. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం.



అమరజీవి ముద్దం శ్రీనివాసరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు
ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా భిక్షపతి

నవతెలంగాణ తొర్రూరు

అమరజీవి కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా భీక్షపతి అన్నారు. శనివారం ముద్దం శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తొర్రూరులోని ఆయన స్తూపం వద్ద పార్టీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా నాయకుడు, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, పాలకుర్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌గా ఎన్నో సేవలం దించారని అన్నారు. శ్రామిక జన సమస్యల కోసం, హమాలీల హక్కుల కోసం, పోరాడిన వ్యక్తి శ్రీనివాసరెడ్డి అని ఆయన సేవలు కొనియాడారు. అతని ఆశయాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి క్రాంతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, గూడేల్లి ఎల్లయ్య, వీరన్న, ముద్రబోయిన వెంకన్న, బొల్లు వెంకన్న, శ్రీశైలం, బండి కుమారు, ఎన్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-గూడూరు

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మహబూబాద్ జిల్లా ఎంసీపీఐయూ ఇంచార్జ్ గోనె కుమారస్వామి అన్నారు శనివారం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం కడకం బుచ్చి రామయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల మరణించిన ఎంసిపిఐయూ గీసుకొండ మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి, వరంగల్ తొలివెలుగు జర్నలిస్ట్ యోగి రెడ్డి,కేరళ రాష్ట్రంలో వరదలు సంభవించి కొండ చర్యలు విరిగిపడి మరణించిన వయనాడ్ ప్రజలకు, పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తాలో జూనియర్ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్యకు గురైన వారందరికీ మౌనం పాటించారు అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కుమారస్వామి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు వేధింపులు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన పాలక ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి ఆలంబిస్తున్నాయని మండిపడ్డారు. పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఆగస్టు 24 25 తేదీలలో గూడూరు మండల కేంద్రంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పార్టీ సభ్యులకు రెండు రోజులు శిక్షణ తరగతులు ఉంటాయని, పార్టీ నిర్మాణం ప్రజా సమస్యలపై ప్రజా ఆందోళనలు తదితర విషయాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు బందెల వీరస్వామి, మారం నరసింహారెడ్డి, ఎడ్లపల్లి రమేష్, ఈసం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్

నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక వర్గంపై కేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను వెంటనే ఆపాలని, కార్మిక వర్గాన్ని దోపిడీకి గురి చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను, ప్రజావ్యతిరేక మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలో బొగ్గు గనుల వేలం పాటలను ఆపివేసి సింగరేణి ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలను రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో, సింగరేణి యాజమాన్యం పరిధిలోనే కొనసాగాలని, శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని లిభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య (సురేష్ అన్న) స్మారక భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జనార్ధన్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం బడా సంపన్న కార్పోరేటు శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కొల్లగొట్టక పోవడానికి గేట్లు బార్లా తెరిచిందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని అనడం కార్మిక వర్గాన్ని మోసం చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 75 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీవోలకు సంబంధించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గెజిట్‌ను విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 20 నుండి 31 వరకు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ సెప్టెంబరు ఒకటి నుండి 20 వరకు రాష్ట్రంలో నాలుగు ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ లింగ్యా, ఎండి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య తెల బోయిన కృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- మహబూబాబాద్ డెస్క్

స్వచ్ఛదనం పచ్చదనం పై పాఠశాల విద్యార్థులకు డీఎల్‌పిఓ కనకదుర్గ అవగాహన కల్పించారు. శనివారం కలవల గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పిఓ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడాకె, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నాడు. ఇండ్లలోని చెత్తచెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా బయట పడేయాలని సూచించారు. గ్రామ ప్రత్యేక అధికారి బండారు నరేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సామల చంద్ర శేఖర్, స్వప్న, కారోబార్ కందిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



62 పాముకాటు కేసులు నమోదు

అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

నవతెలంగాణ-తొర్రూరు

అసలే వానాకాలం ఆపై పాముల భయం.. వ్యవసాయ పనుల్లో తల మునకలైన రైతులు గతంలో పాముకాటుకు గురై నిండు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే గ్రామాల్లో, తండాల్లో మంత్రాలు చేసే వారిని, చెట్ల మందు ను నమ్మి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. పాము కాటుకు గురైన వారు ఆసుపత్రికి రావాలని మూఢనమ్మకాలు తగదని వైద్యులు సూచిస్తున్నారు. వామ్మో పాము అంటూ భయపడే రోజులు వచ్చేసాయి. వర్షాకాలంలో భూమి మొత్తం తడిసి పుట్టలో నీరు నిలవడంతో పాములు బయటకు సంచరిస్తుంటాయి. పొలాల గట్ల వెంట, పంట చేను సమీపంలోని ఇండ్లు, గుడిసెలు అన్ని వీటికి ఆవాసాలే. మనిషి ప్రాణాలు తీసే సర్పాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇంటి పరిసరాల్లోనే కట్టెలు, తట్టలు, బుట్టలు, బస్తాల మాటున ముడుచుకొని అదును కోసం చూస్తుంటాయి. పంట చేలల్లో పనులు చేసే క్రమంలో అనేక మంది కూలీలు, రైతులు పాము కాటుకు గురవుతుంటారు.



వ్యవసాయ సీజను ప్రారంభమైనందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెల్లవారుజాము, అర్ధరాత్రి అనే తేడా లేకుండా పొలాల్లోకి వెళ్లి పనులు చేస్తుంటారు. బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు కానీ షూ వేసుకోవాలి. తప్పని సరిగా టార్చిలైట్, చేతి కర్ర తీసుకువెళ్లాలి. అదే విధంగా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవడం తోపాటు పలు జాగ్రత్తలు పాటించాలి.

కేసులు ఇలా.....

తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మున్సిపాలిటీ, 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అనేక తండాలో ఉన్నాయి. ఏప్రిల్ నెలలో ఏడు పాము కాటు కేసులు, మే నెలలో 8, జూన్ నెలలో 20, జూలై నెలలో 27 పాము కాటు కేసులు నమోదు అయినాయి. అయితే సకాలంలో చికిత్స చేయించడం వల్ల పాము కాటు వల్ల ఒకరు కూడా చనిపోలేదు. ప్రధానంగా పాముల్లో రక్తపింజర, కోబ్రా, కట్లపాము ప్రమాదకరమైనవి.

మందులు అందుబాటులో ఉన్నాయి..

డాక్టర్ బి జ్వలిత, మెడికల్ ఆఫీసర్, తొర్రూరు

పాము కాటుకు సంబంధించి మందులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి. వర్షాకాలం కావడంతో పాములు సంచరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రైతులు, కూలీలు వ్యవసాయం పనులు చేసే సమయంలో జాగ్రత్తలో పాటించాలి. పాము కాటుకు గురైన వ్యక్తులు నాటు వైద్యులను ఆశ్రయించకుండా, కాటు వేసిన అరగంట వ్యాధిలో ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులను సంప్రదించాలి.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
8
హనుమకొండ
ఆదివారం ఆగస్టు 18, 2024 www.navatelangana.com

జనగామ



గద్దర్ యాదిసభ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తిలో ఈనెల 24న జరగనున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ యాది సభకు సంబంధించి పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మహసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. బహుజన కులాల ఐక్యవేదిక పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగునున్న ఇట్టి కార్యక్రమంలో కరపత్ర ఆవిష్కరణలో బహుజన కులాల ఐక్యవేదిక నుండి గుమ్మడి రాజుల సాంబయ్య, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుపల్లి అశోక్ ,పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు మాసంపల్లి నాగయ్య క్లబ్ మిత్రులు గాదెపాక కిరణ్, కొత్తకొండ వాసు, రేపాల అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, కమ్మగారి నాగన్న కొనుకటి కళింగరావు, జీడి సోమయ్య, అనంతరాజు రజిత, జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి శ్రేష్ఠ ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ- లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ కుమార్తె చిన్నారి శ్రేష్ఠ మొదటి పుట్టిన రోజు వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ఉప ముఖ్య మంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం పాల్గొని చిన్నారి శ్రేష్ఠ ను దీవించి,ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్,స్టేషన్ ఘనపూర్ మాజీ జడ్పీటీసీ మారపాక రవి, బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కొ ఆర్డినేటర్ ఆకుల కుమార్,మాజీ దిశ కమిటీ సభ్యురాలు ఊడుగుల భాగ్య మరియు అందుబాటులో ఉన్న నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో ఫౌండర్ హిమజా రెడ్డి శనివారం ఫౌండేషన్ సభ్యులు పల్లె రాజిరెడ్డి, సాంబరాజు ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే 30మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం పరచుకుని రాబోయే ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి స్కాలర్షిప్ పొందాలని కోరారు. ఫౌండర్ సభ్యులు పల్లె రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా సంస్థచే 8వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ బుక్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాల బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎగ్జామ్ కిట్ ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గూడూరు పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ చంద్రమోహన్, శివుని పల్లి పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, జి. రవి, రాధాక్రిష్ణ, రమేష్, శర్మ ,అరుణ, రజినీ, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్ ఇంటర్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దూర విద్యా విధానంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులను, చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఆర్డీఓ డీఎస్ వెంకన్న సూచించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సౌజన్యంతో శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంపత్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కరపత్రాలను ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావుతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దృక్పధంతో మధ్యలో చదువు మానివేసిన వారందరు, వారి యొక్క విద్యార్హతలు పెంపోదించుకొనుటకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖీ తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 10 చివరి తేది అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీసీఈబి సెక్రటరీ చంద్రభాను, మండల నోడల్ అధికారి కొమురయ్య, పాఠశాల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రవికుమార్, అశోక్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, జ్యోతి, రమేష్, సీఆర్పీలు లవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈరవెన్ను మాజీ సర్పంచ్‌కు సతీ వియోగం

పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ పాలకుర్తి:

మండలంలోని ఈరవెన్ను మాజీ సర్పంచ్ కొమ్ము రోజు సోమన్న భార్య కనకలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వ్యక్తిగత సహాయకులు దొంతి విజయేందర్ రెడ్డిలు కనక లక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కనక లక్ష్మి మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, కనక లక్ష్మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కనక లక్ష్మి కుటుంబ సభ్యులతో పాటు మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, నాయకులు ముస్కు చంద్రబాబు, ఏదునూరి మదర్, గోనె మహేందర్ రెడ్డి, కొడిశాల బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన నీలారపు సోమయ్య, నారా బోయిన గూడెం గ్రామానికి చెందిన సరోజనమ్మ ఇటీవలే మతి చెందడంతో శనివారం మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోశాల వెంకన్న, తాళ్లపెల్లి సైదులు, గర్వందుల మల్లేష్, దిండిగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి ఘటన పై నిరసన రాస్తారోకో

నవతెలంగాణ-పాలకుర్తి



కోల్కత్తాలో ఈనెల 9న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డ్యూటీలో ఉన్న మహిళ వైద్యురాలిపై అర్ధరాత్రి సమయంలో కొంతమంది దుండగులు హత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మండల ఆర్ఎంపీల సంఘం, ప్రభుత్వ వైద్యులతో పాటు వైద్య సిబ్బంది, ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాపాక విజయ్, మాచర్ల పుల్లయ్య, చిదురాల మహేందర్ జోన్ చైర్మన్ బజ్జూరీ వేణుగోపాల్, డాక్టర్ అపర్ణ, ఏ ఈ రణధీర్ రావు, కోశాధికారి పబ్బ సంతోష్, సీనియర్ నాయకులు పన్నీరు సారంగపాని, శీలా చంద్రశేఖర్, దేవసాని కపాకర్, సుదర్శన్ గుమ్మడిరాజుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు

ఆగస్టు 20 నుంచి బీఎల్‌వోఇంటింటి సర్వే చేపట్టాలి
అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల
నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ
రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో నమోదు చేస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి



ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు . ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లా లో ఓటరు సవరణ ప్రక్రియ కి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టర్ తో పాటు ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేయూ పరిపాలనలో మహిళా భాగస్వామ్యం పెరిగింది



కేయూ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విశ్వవిద్యాలయ పరిపాలన లో మహిళా భాగస్వామ్యం పెరిగింది" అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ బోధనేతర మహిళా ఉద్యోగిని ల ముందుస్తు రక్షాబంధన్ పండుగలో పాల్గొని ఉద్యోగిని లను ఉద్దేశించి ప్రసంగించారు, వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ కరుణ వాకాటి, ఐ.ఎ.ఎస్ గారి అనుమతులు, ఆదేశాలు, సూచనల మేరకు విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగిని ల డిమాండ్ లు, అవసరాలు పూర్తీ చేస్తాం అన్నారు, అన్ని క్యాడర్ లలలో మహిళా ప్రాతినిధ్యం 33 శాతం ఉండే విధంగా చూస్తాం అన్నారు, పెండింగ్ లో ఉన్న మహిళా ఉద్యోగిని ల డిమాండ్ లను దశల వారిగా పరిశీలిస్తాం అన్నారు, యూనివర్సిటీ వర్క్ ఫోర్సు లో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగింది అన్నారు, నైపుణ్యాలు గల మహిళా ఉద్యోగిని ల సంఖ్య కుడా పెరిగింది అన్నారు, ఈ కార్యక్రంలో డాక్టర్ సుజాత, పద్మావతి, బి. కష్ణ వేణి, హసీనా బేగం. మల్లికాంబ, రమ, కల్పన, జ్యోతి, దేవమ్మ, రజని, కవిత, విజయ లక్ష్మి తో మహిళా ఉద్యోగిని లు పాల్గొన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి కి రాఖీ కట్టి, స్వీట్ లు తినిపించారు, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, డాక్టర్ కోలా శంకర్, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పథ్వీ రాజు పాల్గొన్నారు. ఉద్యోగిని లు ఉద్యోగులకు రాఖీ లను కట్టారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి







అజర హాస్పిటల్ ఎండి శివ సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కలకత్తాలోని ఆర్ జి ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఇటీవల పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ని అతి క్రూరంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని ఆజార హాస్పిటల్ ఎండి శివ సుబ్రహ్మణ్యం డిమాండ్ చేసినారు శనివారం రోజున హజార హాస్పిటల్ డాక్టర్ల బందం చే నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు భద్రత కరువైందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలోనే వైద్య విద్యను ఆర్జించే వైద్య విద్యార్థికి రక్షణ లేదంటే బయట సమాజంలో ఎలా ఉంటుందో ఈ ఘటన తెలియజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అర్ధరాత్రి మహిళా ఒంటరిగా తిరిగి ఇంటికి క్షేమంగా చేరినప్పుడే స్వరాజ్యం నిజంగా వచ్చినట్లు అని గాంధీ చెప్పినటువంటి సందేశం చూచినట్లయితే స్వరాజ్యం అనేది కొంతమంది ధన బలం కండబలం కలిగిన గుండాల చేతిలో బందీ అయిందని పేర్కొన్నారు ప్రజా పోరాటాలపై రాజ్య హింస కొనసాగించే పాలకులు మహిళలపై అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న నేరస్తుల్ని పూలదండలు వేసి ఊరేగించే దుర్మార్గమైన చర్యలు చేస్తున్న పాలకుల్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు వెంటనే వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగుల్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ బందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట:

కోల్కత్తా నగరంలోని ఆర్జీ కార్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న జూనియర్ డాక్టర్ మౌమీత డెబీనాథ్ పై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్ పై జరిగిన గ్యాంగ్ రేప్ ను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికష్ణ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే మహిళ డాక్టర్ల మానప్రాణాలకు రక్షణ లేకపోవడం దురదష్టకరమన్నారు. గ్యాంగ్ రేప్ కు పాల్పడిన దోషులు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈఓ వెంకటేశ్వర వర్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు:

కోలకత మెడికల్ కాలేజీలో మహిళా పిజి వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి స్పందన ఆధ్వర్యంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ వైద్య విద్యార్థిని కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భద్రతా కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. నిరసనలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మహిళలు ఆర్థికగంగా ఎదగాలని అన్ని రంగాలలో ముందుండాలని సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పరికి సుధాకర్ ఆధ్వర్యంలో హనుమకొండ లో వివిధ డివిజన్లలో ఉచితంగా మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రేటర్ పరిధి లోని 18 వడివిజన్ క్రిస్టియన్ కాలనీలో నిచిల్లన్స్ పార్క్ కమ్యూనిటీ హాల్లో 18వ డివిజన్ కార్పొరేటర్ పస్కుల బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పురుషులతో సమానంగా పోటీపడాలి మహిళలకుమూడు నెలలపాటు కుట్టు ఉచితశిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి బాలల న్యాయమండలి సభ్యులుమేరుగు సుభాష్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఈ యొక్క శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. సిరి స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ నగరంలో అనేక చోట్ల ఉచిత కుట్టుశిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ముందు ముందు అనేక అభ్యుదయ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ పాలడుగుల సురేందర్, స్వర్ణ భారతియూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఫాస్టర్ అరుణ్ జేమ్స్, సంధ్యా లాజర్, పూల శ్రీను,జాషువా, కుమార స్వామి, ఎండి పాషా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పోలీస్ అధికారికి ప్రశంసల వెల్లువ..

నవతెలంగాణ-ఎల్కతుర్తి:

ఎలక తుర్తి సిఐగా పనిచేస్తున్న పులి రమేష్ కు 78వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాణాల ధన రెడ్డి ఆధ్వర్యంలో, పాత్రికేయ మిత్రులు శాలువాతో సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో, బి ఆర్ఎస్ శ్రేణులు శాలువాతో పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. బిజెపి మండల పార్టీ కుడితాడి చిరంజీవి ఆధ్వర్యంలో, బిజెపి శ్రేణులు శాలువాతో పూల మొక్క ఇచ్చి సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజల బాగోగులను పరిశీలిస్తూ తగిన న్యాయం చేసినందున, ఉన్నత అధికారులు ఆయన పనితీరును, శ్రమను గుర్తించి ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంస పత్రాన్ని ఇచ్చారని కొనియాడారు.



తెలంగాణ యూనివర్సిటీల్లో రెగ్యులర్ వీసీలను నియమించాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు రెగ్యులర్ వి.సీ లను నియమించాలని విద్యార్థుల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర యూనివర్సిటీలు పర్మినెంట్ వీసీలు లేక రోజు రోజుకు సమస్యల పుట్టగా తయారవుతూ కనీస వసతులు లేక విలవిలలాడుతున్నాయని అలాగే పేద మధ్యతరగతి విద్యార్థులు మోయలేని విధంగా కోర్సు ఫీజులు పెంచి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల నడ్డి విరుస్తుందని వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను అలాగే ఖాళీగా ఉన్న బోధన బోధనేతరా సిబ్బందిని నియమించాలని పెంచిన కోర్స్ ఫీజులను తగ్గించాలని కాకతీయ యూనివర్సిటీ కమిటీ డిమాండ్ చేస్తుంది కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, యూనివర్సిటీ అధ్యక్షులు సాయి కిరణ్, సహాయ కార్యదర్శి పరిమళ ఉపాధ్యక్షులు జస్వంత్ అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

మాస్టర్ కొండిల్ల సదానందంకు ఉత్తమ కుంగ్-ఫూ మాస్టర్ అచీవ్ అవార్డు ప్రధానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



విద్యార్థుల స్వీయ రక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుచు కునేందుకు కిక్ బాక్సింగ్, కుంగ్ ఫు లాంటి క్రీడలు ఉపయోగ పడతాయని రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. హైద రాబాదులోని హెూటల్ రీగల్ ఆవరణంలో ఇం డిపెండెంట్ డే సెలబ్రిడ్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్, సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ తో పాటు పలువురు ప్రముఖు లు పాల్గొన్నారు ఈ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా కుంగ్- ఫు గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందం కు ఉత్తమ కుంగ్- ఫు మాస్టర్ అచీవ్ అవార్డు ఇవ్వడంతో పాటు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మహిళల ప్రతినిధులు పద్మమహేందర్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ కారుకూరి మధుకర్, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల దేహదారుఢ్యం తో పాటు స్వీయ రక్షణ ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్న కిక్ బాక్సింగ్, కుంగ్ ఫు లాంటి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. కుంగ్- ఫు మాస్టర్ కొండిల్ల సదానందం మాట్లాడుతూ గత 35 సంవత్సరాలగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలో మండలాల్లో కుంగ్- ఫు, కిక్ బాక్సింగ్ శిక్షణ ఇస్తున్నందున తనకు ఆవార్డ్ రావడం సంతోషంగా ఉందన్నారు. తన శిక్షణ ద్వారా అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించారని తెలిపారు.

శారదా విద్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు



నవతెలంగాణ- పరకాల

నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష అని శారద విద్యాలయం ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని శారద విద్యాలయం లో ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శారద విద్యాలయం ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కతులను, సంప్రదాయాలను, కాపాడుకోవాలని స్త్రీలను గౌరవించాలన్నారు. సమాజంలో అన్నా చెల్లెల అనుబంధం చాలా గొప్పదని కొనియాడారు.విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ విశిష్టతను తెలియజేశారు.అనంతరం బాలికలు స్వయంగా రాఖీలు తయారుచేసి అన్నయ్యలకు కట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట:



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శని వారం రాష్ట్రీయ స్వయ ంసేవక్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబ ంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ పాల్గొన్నారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనిద్దరం దేశానికి ధర్మానికి, సంస్కృతి రక్షా అనే భావంతో మెలగాలని సూచించారు. నవోదయ పాఠశాలలో విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వర్, నవోదయ స్కూల్ కరస్పాండెంట్ మామిడి పథ్వి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు గిద్దెమారి సురేష్, నాయకులు సాయి, శివాజీ, విద్యాసాగర్, వికాస్, శేఖర్, రాజు, రాజేష్ పాల్గొన్నారు.

చారిత్రాత్మక ప్రదేశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన ఉండాలి

పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి

నవతెలంగాణ-పాలకుర్తి

చారిత్రాత్మక ప్రదేశాల పట్ల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం లో భాగంగా నో బ్యాక్ డే ను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల పాల్కురికి సోమనాథుని స్మృతి వనాన్ని సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు సోమనాథుని జీవిత చరిత్ర పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పాలకురికి సోమనాథుని రచనలు, వీరశైవ ప్రాశస్త్యము, బసవ పురాణంలోని ప్రత్యేకత అంశాలను ఉపాధ్యాయుల తో కలిసి విద్యార్థులకు వివరించారు. 1300 సంవత్సరాల క్రితమే ఈ నేలలో సంస్కతిక, సాహిత్య రంగాలలో ఈ నేల పరిరవిల్లినదని విద్యార్థులకు వివరించారు. చారిత్రక ప్రదేశాలకు కవులకు కళాకారులకు పాలకుర్తి ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని, చరిత్ర పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. సుమారు 250 మంది విద్యార్థులు 20 మంది ఉపాధ్యాయులు పాలకుర్తి సోమనథుని స్మృతి వనాన్ని సందర్శించి ప్రాస్యస్థాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నా వజ్జుల నరసింహమూర్తి, అశోక్, తమ్మి మధు, మాలతి, శోభా, సుమత, మెహరూనీస, మరియా జత్రుత, వెంకటయ్య రామకష్ణ, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు